ఓం

బ్రహ్మైక్యబోధ

శ్రీ మదచల గురుపీఠ వేదాంత గ్రంథము

రచయిత్రి :

శ్రీ శేషమాంబగారు

ఓం

బ్రహ్మైక్యబోధ

శ్రీ మదచల గురుపీఠ వేదాంత గ్రంథము

రచయిత్రి :

శ్రీ శేషమాంబగారు

ఓం

శ్రీ సద్గురుభ్యోనమః
శ్రీ శ్రీధర శివరామ దీక్షిత అచలగురు సాంప్రదాయక
వేద వేదాంత గ్రంథము
ఇయ్యది

శ్రీమత్పరశురామ సీతారామ నరసింహ్మదాసులవారి సోదరియగు

శ్రీ శేషమాంబగారిచే

రచియింపబడిన

బ్రహ్మైక్య బోధ

ద్విపదలు, పరమ తత్వములు
శ్రీవారి శిష్య రత్నంబగు
శ్రీ మద్గుమదెల్లి శారంగ ప్రభుష్పలవారి ప్రియ శిష్యులు
(పుత్రులు) నగు గుముడెల్లి శ్రీ సాంబయ్య శ్రీ శివయ్యగార్లను
దేశికేంద్రులవారి శిష్య శ్రేణితో నాకరగు
శ్రీ బాల్నాక్ వీరయ్య గౌడ్ గూడ చమన్, హైద్రాబాద్ గారి
ప్రోత్సాహముననేగాక ద్రవ్య సహాయమున
హైద్రాబాద్ కిసాన్ ప్రెస్‌నందు చతుర్థ ముద్రణ

1500 ప్రతులు 1990 జూన్

వెల :

అవతారిక

శ్రీమత్ బృహద్వాశిష్ఠ సిద్ధాంత ప్రతిష్ఠాపనచార్యులని పేరొందిన । శ్రీ మద్రామడుగు శ్రీ శివరామ దీక్షితావల గురు సాంప్రదాయక మీనాడు। శాఖోపశాఖలుగా విస్తరించి యున్నది। అయినను వారి ప్రథమ శిష్యగణంబులలో నొకరగు। శ్రీ మత్కాం బాలూరప్ప బ్రిహ్మాంబనువారు । వారిచే శ్రీ మత్పరశురామ శ్రీ నరసింహ్మదాసు శ్రీ సీతారామస్వాములవారు। శ్రీ సూరయ్య (సూర్యనారాయణ) యనువారలు । వారిలో శ్రీ సీతారామ స్వాముల వారికి । శ్రీ శేషమాంబగారు శ్రీ మద్భాగవత శ్రీ కృష్ణదేశికేంద్రులవారు। శ్రీ కృష్ణదేశికేంద్రుల వారికి । శ్రీ మత్పీఠస్థాన శంకర ప్రభువులు। శ్రీ లక్ష్మణ ప్రభువులవారు వీరుభయుల నివాస స్థానము । ప్రస్తుత మాంధ్ర రాజధానియగు హైద్రాబాద్ నగరము యీ నగరమున కంటియున్న సికింద్రాబాద్‌లో । వీరి శిష్యప్రశిష్యులు । వీరి పేర అనగా పీఠస్థాన లక్ష్మణ దేశికేంద్రులవారి అచల గురు మందిరము । గురు పీఠ స్థాపనము గావించి। వారి కారాధనలు జయంత్యుత్సవాలు। పూర్ణ పూజలు। జరుపబడు చుండెడివి । అయితే శాఖోప శాఖలుగా విస్తరింపపడియున్న । శ్రీ శివరామదీక్షితావల గురు సాంప్రదాయక గురు బంధు జనులు ఇక్కడికి ఎక్కువ రావడము ఎందు వల్లననగా । యీ అచల పరిపూర్ణ గురు బోధ సిద్ధాంతార్థము

పండిత పామర జనుల నాకర్షింప జేయునట్లు శక్తిద్వయి నిరాన కంబైన శుద్ధ నిర్గుణతత్వ కేంధార్థదర్వ్యులుగా। నవరస మొలుకు కావ్య గ్రంథముగా రచియించినది। శ్రీ మద్భాగవత శ్రీ కృష్ణ దేశికేంద్రుల వారగుటచే। యీ మహానుభావుడు నివసించినది। ఆయన శిష్యప్రశిష్య జనులెక్కువ మట్టుకు నివసించినది గూడ। హైద్రాబాద్ సికింద్రాబాద్‌లగు గొప్ప పట్టణములగుటచేత లవుకిక వ్యవహారార్థముల గురించి కొంత। గురు పీఠస్థాన దర్శనార్థమై కొంత అచ్చటి గురుబంధు జనులను కలుసుకొనవలయు నను ఆశయముతో। అక్కడికి పలు ప్రాంతములనుండి। సాంప్రదాయకులెక్కువ। వచ్చుచుండుట వలన అదియొక గురుకుల కేంద్రస్థాన మనిపించినది। అయితె శ్రీ శేషమాంబ శాఖకు చెందిన శిష్యప్రశిష్యులున్న గురువులు గురుపుత్రులున్న మద్గురు భక్త బృందములతో నేనున్నగూడ ముప్పది సంవత్సరముల నుండి అక్కడికి అప్పుడప్పుడు జరుగు గురుపూజాది కార్య క్రమముల గురించి పోవుచు వచ్చుచుండుట వలన। స్థానిక గురు సాంప్రదాయకులే గాక పలు ప్రాంతముల గురు సాంప్రదాయ కులు। గురు సమస్వరూపుల దర్శన స్పర్శన భాగ్యము కలుగు చుండెడిది। కాని శ్రీ శేషమాంబగారి ప్రియశిష్యుండైన శ్రీమత్ గుమ్మడెల్లి భారలింగ ప్రభువుల వారి। శిష్యప్రశిష్యులైన శ్రీ బొల్నాక్ వీరయ్యగారి పరిచయము మాత్రము ఇన్నాళ్ళ నుండిగాక। గత రెండు సంవత్సరముల లోపుననె కలిగినది।

గాన సంతోషము। అయితే వారు । శ్రీ శేషమాంబగారిచే రచియింపబడిన । బ్రహ్మైక్య బోధయను గ్రంథమును ముద్రిత మొనరించిన బాగుండుననే । అందుకు తగిన ద్రవ్య సహాయ మొనరించెదనను తన అభిప్రాయమును సంవత్సరక్రితమే తెలిపి యుండెను । అయిన అట్టి సమయమునకు వేచి యుండగా ఇంతలో । శ్రీ మత్పరశురామ నరసింహ్మదాసు శ్రీ సీతారామ స్వాములవారి అనుజుడు శ్రీ శేషమాంబగారి కనిష్టాగ్రజుండగు శ్రీ సూరయ్య (సూర్య నారాయణ) గారి సంతతికి చెందిన । పరశురామ శ్రీరాములుయను అయ్యవారు। సికింద్రాబాద్ మల్కాజిగిరిలో ప్రస్తుత నివాసులైన వారి పరిచయము కలిగినది। వారు తమ వంశోద్భవయగు శ్రీ శేషమాంబగారి జీవిత చరిత్రను వ్రాసుకొనిన ప్రతిని మరి వారి పితా పితామహుండగు సూరయ్య గారిచె రచియింపబడిన తాళపత్రముల మీది పద్యములను శేకరించి వ్రాసుకొనిన వాటిని చూపించిరి । శ్రీ శేషమాంబగారి జీవిత చరిత్రను । యా మహా యోగిని యొక్క ప్రాంతి రహితాచల పరిపూర్ణ భావమున కనుగుణ్యముగా సరిపడునట్లు సంక్షిప్తముగా సవరించి । బ్రహ్మైక్య బోధయను గ్రంథ ప్రథమ ముద్రణయందు పొందుపరచిన బాగుండునను ఉద్దేశముతో యీ గ్రంధాదియందు ముద్రించనైనది। మరి సూరయ్య కవి గారిచె రచియింపబడిన । నాదాంతమె బ్రహ్మంబను నక్షత్రమాలా । శ్రీరామ శోడశ మహా పూజావిధాన పద్యములు। అచల సిద్ధాంతమును గురించి వ్రాయబడిన కొన్ని పద్యరత్నములను । యీ

బ్రహ్మైక్య బోధయను గ్రంథాంత్యమునందు చేర్పడమైనది। గాన ఇదియొక గురుశేవగాభావించి। ఈ గ్రంథ చతుర్థ ముద్రణయందు గావించిన మార్పు చేర్పులకు। పాఠక మహాశయులు। సాంప్రదాయక గురుబంధు జనులు చదివి అలుక జెందక। ఆనందించగలరని ఆశిస్తున్నాను ఈ చతుర్థ ముద్రితంబగు గ్రంథావతరణకు కారణము శ్రీ బాల్నాక్ వీరయ్య గౌలిగూడ చమన్ హైద్రాబాద్‌గారి ప్రోత్సాహమేగాక ధనసహాయముగూడ గావించినందులకు। వారికి వారి పుత్ర పౌత్రాదులందరికిట్టి ఉధారత్వము అందుకు తగిన ధనధాన్యాద్దైశ్వర్యములనిచ్చి బ్రాంతిరహితాచల పరిపూర్ణ గురుబోధస్థితిని ప్రసాదించగలందులకు సదా సద్గురు పరమాత్మను ప్రార్థించెదను.

ఇట్లు

బుధజన విధేయుడు

శ్రీ మంత సాయిదాసు

కృతజ్ఞత

శ్రీ మద్గురు మాతామహి। పరమ పావని। పరమేష్టి గురు స్వరూపిణియగు శ్రీ శేషమాంబగారి విరచిత బ్రహ్మైక్య బోధయను గ్రంథము। యేతత్ గురుపీఠ పరంపరా చార్యుల ప్రోత్సాహమున ఇదివరకు మూడుసార్లు ముద్రితంబై। సాంప్రదాయక గురుబంధు జనులందరికి। పఠనీయ గ్రంథముగా విరాజిల్లినది। అయిన ప్రస్తుత మీ గ్రంథము పాఠకుల కందుబాటులో లేనందున। చతుర్థ ముద్రిణ గావించిన బాగుండునను తలంపు కలిగినది। కాని మదీయ సంకల్ప సిద్ధికి। సమయానుకూలమున శ్రీ మంత సాయిదాసుగారి పరిచయము స్నేహసంబంధ మేర్పడి నందులకు చాలా సంతోషము। వారీ మూల గ్రంథమున్నదున్నట్లుంచుటయేగాక। అమ్మవారి జీవిత చరిత్రను శ్రీ మత్పరశు రాముని సూరయ్యగారి విరచితంబగు కొన్ని పద్యములను శేకరించి। ఈ గ్రంథ నాల్గవ ముద్రిణయందు జేర్చుట ఇది యొక విశేషము। గాన వారికి నా యొక్క హృదక పూర్వమైన కృతజ్ఞతలను తెలుపుకొను చున్నాను। ఇదిగాక సమయానికి శ్రీ శేషమాంబగారి జీవిత చరిత్రను। మరి సూరయ్యగారి పద్య రత్నావళులను అందించిన। పరశురాముని శ్రీ రాములుయను అయ్య వారికి నా నమస్కృతులు। మరి యీ గ్రంథ చతుర్థ ముద్రిణ యందు శ్రమయనక। గృహ కృత్యంబుల లెక్కింపక। ఓర్పుతో

ప్రతిరోజు వచ్చు ముద్రణాస్వాతంత్ర్యాది దోషంబుల సరిచూచి సవరింపజేసిన శ్రీ కాడిగె నారాయణ హైద్రాబాద్ కార్వాన్ గారికి నా అభివందనములు. ఇంతకు మొదలు ఈ గ్రంథమును మూడు సార్లు ముద్రించిన కారణముచే మన వారలే గాన మనవారి అనుమతి మనకున్నదెయని భావించి యీ గ్రంథ చతుర్థ ముద్రణ గావించ బూనుకుంటిని గాన మన వారందరు మన్నించగలరని మనవి. సకాలమునకు సర్వాంగ సుందరముగా గ్రంథ ముద్రణ గావించి ఇచ్చిన శ్రీ కిసాన్ ప్రెస్ వారికి నా యొక్క ధన్యవాదములు.

ఇట్లు

గ్రంథ ప్రోత్సాహకులు

ద్రవ్య సహాయకులు

బుధజన విధేయుడు

శ్రీ బాల్నాక్ వీరయ్యగారు

గౌలిగూడ చమన్, హైదరాబాద్.

శ్రీ మదచలగురు పారంపర్యము

శ్రీ శ్రీధర స్వాములవారు

|

శ్రీ మద్రామడుగు శివరామ దీక్షిత స్వాములవారు

|

శ్రీమత్ కంబాలూరు అప్పబ్రహ్మంగారు

|

శ్రీమత్ పరశురామ సీతారామ స్వాములవారు

శ్రీమత్ భాగవతక్రిష్ణదేశికేంద్రులవారు	శ్రీ శేషమాంబగారు
శ్రీమత్ పీల్హాన లక్ష్మణ ప్రభువులు	శ్రీమత్ గుముడెల్లి
శ్రీమత్ పీల్హాన శంకర	భారవంగ ప్రభువుల
దేశికేంద్రుల వారు	వారు

శ్రీమత్ గుముడెల్లి సాంబయ్యగారు	శ్రీ మోములక్రిష్ణమాచార్యులవారు
శ్రీమత్ గుముడెల్లి శివయ్యగారు	శ్రీ కస్వా సిద్ధాచల స్వాములవారు
శ్రీ బాల్నాక్ వీరయ్యగారు	శ్రీ మంతసాయిదాసు గారు

శ్రీ మద్రామడుగు శ్రీ శివరామ దీక్షితావధుల
గురుపీఠ పరంపరాచార్యులు
శ్రీమత్ పరశురామ సీతారామస్వాములవారి
(సోదరి) ప్రియ శిష్యురాలు



శ్రీ శేషమాంబగారు

గ్రంథకర్త

శ్లో॥ పరశురామాన్వయాంభోధి। హిమాంశశ్శ్రీ మనోరమం
సీతారామస్య భక్తానాం। శేషాంబం గురుంభజే॥

శ్రీమత్ శేషమాంబగారి ప్రియ శిష్యులు



శ్రీమత్ ఖారలింగ ప్రభువులవారు

(చిన్న మంగళవచనము)

శ్లో॥ శేషాంబాన్వయం బోధి । చారువేక మూర్తిమం
నిరంజనం నిరాకారం । ఖారలింగ నిరుంభదే॥


శ్రీమత్ తారంగ ప్రభువుంగారి
ప్రియశిష్యులు (దౌహిత్రులు)



శ్రీమత్ గుముడెల్లి సాంభయార్యులు

శ్లో॥ శ్రీ తారంగ ప్రభుపాదార విందామృత నిషేవణం।
చిత్తస్థ మనోభృంగం। సాంబయార్యం మనంభజే॥

శ్రీమత్ బాలలింగ ప్రభువులవారి
ప్రియశిష్యులు (కనిష్ట పుత్రులు)



శ్రీమత్ గుముడెల్లి శివయ్యార్యులవారు

శ్లో॥ బాలలింగప్రభు దేశికేంద్ర కారణం ।
గుముడెల్లి వంశాంబుధిపూర్ణచంద్రం వైశ్యకులశాంతి
మహాసముద్రం శ్రీ శివయ్యార్య సద్గురుం భజామ్యహం।

శ్రీమత్ శ్రీ శివస్వామ్యాచార్యులవారి ప్రియ శిష్యులు




శ్రీమత్ బాల్నాక్ వీరయాచార్యులు

ద్రవ్య సహాయకులు

శ్లో॥ శివస్వామ్యార్య పాదార విందామృత రసాయనం । పిబన్నాస్తే
మనోభృంగం బాల్నాక్ వీరయార్య సుఖంభజే ॥

శ్రీమత్ పరశురామ నరసింహస్వామి
శ్రీ సీతారామస్వాములవారి వంశపారంపర్యులు
శ్రీ సూరయ్యగారి సంతతికి చెందినవారు



శ్రీమత్ పరశురామ శ్రీరాములుగారు

శ్రీ వేమూరంగారి జీవిత చరిత్ర సంపాదకుడు

Dr K Dayanandaswamy eBooks

శ్రీమద్ కస్వా సిద్ధాంత స్వాములవారి ప్రియ శిష్యులు



శ్రీమంతా సాయివాసుగారు

శ్లో॥ సిద్ధరామ గురువరం ప్రసిద్ధబోధ ప్రచారిణాం।
సాయిమార్గ ప్రవర్తనం । శ్రీ సాయినాథ సేవకం ॥

శ్రీమత్ ఓషకుల శ్రీరామశాస్త్రి వారి ప్రియ శిష్యులు



శ్రీమత్ కాడిగె నారాయణగారు

శ్లో॥ వేద వేదాంత వేద్యాయ । నిర్మలాయ నిరంజన
కేవలాత్మ స్వరూపాయ నారాయణార్య గురవే నమః

ఓం

శ్రీ మధచలగురవేన్నమః

శ్రీ మధశరీర నిజగురు సాంప్రదాయక। పరిపూర్ణ బోధ సిద్ధాంత ప్రతిష్ఠాపనా చార్యులనగు శ్రీ శివరామ ధీక్షితాచల గురు పీఠాధిపతులు శ్రీమత్కంభాలూరప్ప బ్రహ్మము వారి ప్రియ శిష్యులు। శ్రీమత్పరశురాముని। శ్రీ శీతారామ స్వాముల వారి (సోదరి) ప్రియ శిష్యమణియగు

శ్రీ మహాయోగిని శేషమాంభగారి సంక్షిప్త జీవన చరిత్ర

శ్లో॥ స్థాపకాయై చధర్మశ్య। సర్వ ధర్మ స్వరూణ్యై
అవతార వరిష్ఠాయై। శేషమాంభాయైతే నమః॥

వేద భూమియైన మన భారత దేశములో పురుషులతో పాటు స్త్రీలుగూడ అన్ని రంగాలలో। తమ తమ ప్రతిభావంతమును ప్రదర్శించి। వీర నారీమణులై విలసిల్లుటయే గాక వేదాంత రంగములో ముందడుగు వేసిన ముక్తిప్రదాయినులనబడు పరమ సాధ్వీమణులుగూడ యున్నారన వచ్చును అయినను జన్మతః యెవ్వరు గొప్పవారు కాలేరు కాని। కొందరిలో

పుట్టుకతోనె కొద్దిగ మహత్తర శక్తులు, సుగుణ సంపత్తులు గోచరిస్తు యుంటావి. రాను రాను యవి జీవితములో కలుగు కష్ట నష్టములకోర్చి, ధైర్యముతోను, పట్టుదలతోను యెదుర్కొని నప్పుడె. యా మహత్తర శక్తుల ప్రభావము ప్రకాశానికి వస్తుంటాయి. అట్టి కష్ట జీవితముతో ప్రభావితులైన వారియందు. శ్రీ శేషమాంబగారొకరు. జీవితములో ఆ మహాయోగిని పడిన కష్టాలు. వాటిని అధిగమించిన తీరును గురించి, ఆమె సంచరించిన ప్రదేశములకు వెళ్ళి. ఆయా ప్రదేశముల యందుగల. ఆమె యొక్క శిష్య పరం పరులను కలుసుకొని. పవిత్రమైన యా మహా యోగినీ చరిత్రను క్షుణ్ణముగా తెలుసుకొనుటయేగాక, యా మహా తల్లి రచించిన బ్రహ్మైక్య బోధ యను గ్రంథాధారమునుబట్టి. వినిన కనిన విశయములు వెలుగులోనికి తేవలయునను, కాంక్షతో యామె జీవిత చరిత్రను వ్రాయ దలంచితిని. ఇందులకు ఆమె యొక్క పవిత్రాంతరాత్మ ప్రేరణయే కారణమని భావించి, వ్రాయబడిన యీ ప్రతిని ప్రథమ పుష్పముగా యా మహా త్యాగమూర్తికె అంకితమొనర్చుకొంటిని గాన ఇందలి తప్పొప్పులను మన్నించగలరని ప్రార్థనా॥

యేమహాయోగినియొక్క చరిత్రను తెలుపగోరితినో, యామహా పుణ్యవతియగు శ్రీ శేషమాంబగారిని గన్న తల్లిదండ్రులు, శ్రీ మత్పరశురాముని. కోటయ్య సుబ్బమాంబగారు. శ్రీకోటయ్య గారు (1760)లో తా॥ నర్సారావుపేట జిల్లా॥ గుంటూరుకు

చెందిన యేల్చూరు గ్రామములో నివసించుచుండెడివారు. కోటప్ప కొండవద్ద యజ్ఞయాగాదులు చేయుచుండుటచే వీరిని కోటయ్య సోమయాజులుయని పిలిచేవారట. వీరికి గుంటూరు జిల్లా కలెక్టర్ గారు రెండు సర్వేనంబర్లతో (80) యెకరముల శ్రోత్రియం భూమిని పట్టాచేయించి ఇచ్చినారు. వీరు వేదపండితులు, మంత్ర శాస్త్రవేత్తలు సిద్ధాంతులు, వాక్శుద్ధి కలవారు. వీరికి నరసింహ్మ దాసు, శ్రీ సీతారామయ్య, సూరయ్య లేదా (సూర్యనారాయణ) యను మువ్వురు పుత్రులుండిరి. తనకు కన్యాదానము చేయు భాగ్యము లేకపోయెనని ఆడపిల్ల ఇంటికి శోభయని లక్ష్మివంటిది యని సుబ్బమాంబగారు నాగుల చవితి రోజున ఉపవాసముండి నాగపూజాది వ్రతదీక్ష పరురాలయ్యి యుండుటచే కలిగిన ఇద్దరి కుమార్తెలకు, శేషమ్మయనియు నాగమ్మయనియు నామకరణము చేసియుండిరి.

ఇట్లు పుత్రపుత్రికలైదుగురిలో, ప్రథమ పుత్రుడు నరసింహ్మదాసుగారు. వీరు సంస్కృతాంధ్ర పండితుడు గొప్ప కవీశ్వరుడు ఆయుర్వేద వైద్యులు గూడాను. వీరిచె రచియింపబడిన, భద్రాద్రి రామశతకము, పరశురామ సీతారామ శతకము యను యీ రెండు గ్రంథములే గాక, పరిపూర్ణ గురు వేదాంత తత్వ కీర్తనలు గూడ తన గురుడైన అప్పబ్రహ్మముగారి పేర అంకితమిడి ప్రచురించినారు. ప్రస్తుత మవి ముద్రితములై ప్రచారములో యున్నవి. ఇవి గాక భద్రాద్రి రామాయణము

యక్షగానంబున రచియింపబడిన గ్రంథము। అముద్రితముగానె యుండి। హస్తాక్షరిలోనే యున్నది। వీరు ఒకరోజు భక్తులతో కూడి నడికుడియను గ్రామమునకువెళ్ళి। అక్కడ రామాలయము ముందు తన గుర్రమును కట్టివేసి। దేవాలయములోని కరిగి శ్రీరామా హరికథా గానము చేయుచుండగా నొక భక్తుడువచ్చి స్వామీ దాసుగారు మీ గుర్రము తప్పించుకుని పోయినదనిరి అయినను ఆయన చలించక దైవ ప్రార్థన గావించుచుండెనట.

గేయము

రామా నీదాసుడనీ ప్రేమగోరి వచ్చినాను।
నేమమునను శేవజేసినీ। భజనమునను తరింపనా।
గుర్రము పారిపోయెనని ఇపుడే తెలిసింది।
యేగుట యెట్లితర గ్రామములకు నాలయంబులకు।
యేరీతిని నిన్ను నమ్మి యీకార్యము తీర్చగలను రామా॥

యని పాడుకొనుచుండగా। నంతలో నొక భక్తుడువచ్చి దాసుగారు మీ గుఱ్రమువచ్చి ముంగిట నిలుచున్నది యనెను అంత యా నరసింహ్మ దాసుగారు।

శార్దూ॥ రామా నీ మహిమా ప్రభావమెరుగన్ రాదెట్టి వారైన
కా। దామౌనుల్ చవిచూచినట్టి కరుణా। ధాముండవీ
వాదినే। మేమో బాధలు గల్గించితుదిన్ యెంతో మోద
మున్ గూర్తువీ। వీమాడ్కిన్ హయమబ్బ జెసితివి

విన్నవమ్మెదన్ భక్తితో। స్వామీ నే నరసింహ్మ
దాసుడను। సంసారార్ణ వోత్తారకా॥ యని స్తుతిగావించి
నట్టి, వాక్సుద్ధి గలవారు

అయితె యీ నరసింహ్మ దాసుకంటె। శ్రీ శీతారామయ్య గారె జెష్ఠుడుయని । ప్రస్తుతమునంగల వారి గురు సాంప్రదాయకు లందరనుకొను చుండుటగలదు కాని । నరసింహ్మ దాసుగారె జేష్ఠదని। నిరూపించుటకు గాను। ఆంధ్ర సాహిత్య సరస్వతి విధ్యా భూషణ మల్లాది వేంకటనాగభూషణముగారు రచియించిన (తిరుమల దత్త శతకము) యను గ్రంథమందు ఆరవ పేజీ (55)వ పద్య మొకటి

తే।గీ॥ ధరణి భద్రాద్రి రామ శతకము వ్రాసి ।
పేరు పొందెను నరసింహ్మ విభుడు తాను।
అతని తమ్ముడు సీతారామాఖ్యుడలరు ।
దాంత కంతేటి తిరుమల దత్త మూర్తి॥

యను యీ పద్యము వలన, నరసింహ్మదాసుగారె పెద్దవాడని తెలియబడు చున్నది ।

అయితె। కొన్ని పేజీలు లేక శిథిలమైయున్న (తిరుమల దత్త శతకంబను గ్రంథము మాకు లభించగా దాని యాధార మున నరసింహ్మదాసుగారె పెద్దవారని తెలియ పరచినాము గాన యెవ్వరికైనను। యెక్కడనైనను సంపూర్ణ (తిరుమల దత్త

శతకంబను గ్రంథము లభించినచో మా కందియ్యగలరని మనవి చేసుకొను చున్నాము.

ఇక రెండవ వారైన శ్రీ సీతారామ స్వాముల వారు, తపోనిష్ఠా గరిష్టులు శ్రీ మత్కంభాలూరప్ప బ్రహ్మము గారి శిష్యాగ్రగణ్యులు వేదాంత విశారదులు। స్త్రీలు పురుషులు యను భేద భావమెంచక బాలులకు వృద్ధులకును అచల పరిపూర్ణ భావంబు బోధించి అనేకులను పవిత్రము గావించిన మహాత్ములు వీరు తమ సోదరియగు శ్రీ శేషమాంబగారి అంతరంగమును శోధించి మెచ్చి అచల పరిపూర్ణ బోధ ప్రచారమునకు అనుజ్ఞ యొసంగిరి తద్రీతిగానె। శ్రీమత్ భాగవత శ్రీ కృష్ణదేశి కేంద్రుల వారికిగూడ బోధాధికారం బొసగి (దిగువపాలెం)లో (1832)న బట్టబయలై యుండిన మహానుభావులు॥

ఇక మూడవ వారైన సూరయ్య (సూర్యనారాయణ) యనువారు సంస్కృతాంధ్ర పండితులు కవీశ్వరులు వీరుగూడ శ్రీ అప్ప బ్రహ్మమువారికి శిష్యులై యుండిరి। వీరు నాదాంతమె బ్రహ్మ॥ శ్రీ రామశోడ శోపచార మహాపూజా విధానము। అచల సిద్ధాంత నక్షత్ర మాలాయని। కంద గీత పద్యముల రచియించినారు అట్టి పద్యములు వ్రాత మూలకముగా। తాటియాకుల కమ్మలలోనున్నవి శేకరించి। ప్రస్తుతము నాల్గవ ముద్రణ గావించియున్న బ్రహ్మైక్య బోధయను గ్రంథములో ముద్రింప జేయబడినవి.

శ్రీ శేషమాంబగారి వివాహ నిశ్చితార్థము

శ్రీ పరశురామ కోటయ్య సోమయాజులుగారు తన జ్యేష్ఠకుమార్తెయగు శ్రీ శేషమాంబకు పదమూడవయేట చిన్నతనముననే। నర్సారావుపేట ఇలాఖాకు చెందిన నొక గ్రామమందుగల పిల్లవానికిచ్చి వివాహము చేయదలంచి। కన్యానిశ్చితార్థమునకై । స్వగృహమునందు । శ్రీ శేషమాంబకు । కల్యాణం బొట్టుపెట్టి తాంబూలము ఇచ్చిపుచ్చుకొని। నెల రోజుల లోపల వివాహము జరుపుటకు ముహూర్తము నిశ్చయించి। బంధువులకు పెండ్లి పత్రికలు గూడ పంపియుండిరి కాని అంతలోనే కాబోవు వరుడు పొలమునకు పోయినచోట। పాము కాటునకు గురియై మరణించగా ఆమె వివాహము అంతటితో ఆగిపోయినది। అప్పటి కాలమునుబట్టి। యీలాంటి అశుభ సంఘటన జరిగినందువలన। మరియే పిల్లవాడు ఆమెను పరిణయమాడుటకు ముందునకు రాలేకపోయారు। ఇందు గురించి యా శేషమాంబగారు చిన్నతనము నుండియే । కన్నెబొమ్మగా యుండిపోయినది। అదిగని శ్రీ కోటయ్యగారు యీమెకు వేదాంతం అబ్బెయోగము యుందియని తేల్చిచెప్పేరు।

తల్లియగు శ్రీ సుబ్బమాంబగారు। కన్న ప్రేమను పట్టజాలక। నాగపూజాది వ్రతనోములచే బడసిన పుత్రికల యొక్క భవిష్యత్తు యేలాగున యున్నదోయని దుఃఖించుచుండెను। శ్రీ

కోటయ్యగారు దుఃఖితురాలైన తన భార్యను ఓదార్చుచు, మనము నిశ్చయించుకున్న పిల్లవాడు చనిపోయాడని బాధపడుచున్నాము కాని। యాపిల్లవానిని కనిన తల్లిదండ్రులెంత బాధపడుచున్నారోగద। దైవగతి నెరుగ నెవరితరము। అయినను। వివాహము కాక మొదలే। యీ సంఘటన జరగడము కొంత మేలేయైనది యని సుబ్బమాంబను గురించిపలుకుచుండగావిని త్యాగశీలినియగు శ్రీ శేషమాంబగారుతన తల్లితండ్రులనుగని। నాయనా। అమ్మా। నాకైతే ఏ వస్తువపోలేదు మీకుమాత్రము యేమినష్టమయ్యినదని చింతిస్తున్నారు। నేను మాత్రము ఆజన్మ బ్రహ్మచారిణినై। భాగవత భారత రామయణాది సద్గ్రంథ పఠనాదుల వలన, ముక్తిమార్గములో పయనించి ఆనందించెదను। వేరే మార్గములో పోనుయని ప్రమాణ పూర్వకముగా నుడివెదను। మీరుమాత్రము నా విశయమై। యేమి చింతించనవసరము లేదనెను।

చిన్న కూతురుయగు నాగమాంబగారి వివాహము

తరువాత కొన్నాళ్ళకు శ్రీ కోటయ్యగారు చిన్నకూతురుయగు నాగమాంబగారి వివాహము గురించి వినుకొండ తాలుక। గుండ్లకమ్మ నదియొడ్డున అయినవోలు గ్రామమునందు సంస్కృత పండితుడు వేదాధ్యయన పరుడు సకల సద్గుణ సంపన్నుడు రామ దేవాలయములో పూజారియగు శ్రీ రాఘవయ్యగారను వరునితో వివాహ సంబంధము కుదుర్చుకొని। యేల్లూ

ములో తమ స్వంత గృహము అచ్చిరాదని, వరుని స్వగ్రామ మగు అయినవోలు శ్రీ రామ దేవాలయమునందె మహా వైభవముగా వివాహము గావించిరి. లగ్న సంభరములో శ్రీ శేషమాంబగారు, తన చెల్లెలు భర్తయగు రాఘవయ్యతో, వరుసకు మరిదిగారు మా అమ్మ నాయనగారు ప్రేమచేత, నాకు శేష సర్పమని మీ శ్రీమతియగు నా చెల్లెలుకు, నాగ సర్పమని పేర్లు పెట్టినారు. నీవు మాకు కావలసిన వస్తువులు తెచ్చి ఇవ్వకుంటే జాగ్రత సుమాయని చలోక్తిగా యన్నాది. అందుకు రాఘవయ్య, వదినెగారు, మీ ఆడవారి బుద్ధులు ఆలాగేయుంటావి కాని ఇల్లంతా మీ వస్తువే కదా. మగవారమైన మేము సంపాదించి తెచ్చిపెట్టె ఇంటి నౌకర్లమే కదాయని . ఆయన గూడ చలోక్తినే విసిర్యాడు. ఈ రీతిగ అందరు ఆనందోత్సాహము లతో, కుంకుమ సౌభితురాలగు నాగమాంబను అయినవోలు గ్రామము అత్తవారి ఇంటిలోనే విడచి . అందరు యెల్లూరు గ్రామమునకు వెళ్ళిపోయిరి. నరసింహ్మదాసు శ్రీ శీతారామయ్య సూరయ్యగారల వివాహములు గూడ శ్రీ నాగమాంబగారి వివాహము వరకె అందరి లగ్నములు గావింపబడి యుండెను.

శ్రీ కోటయ్యగారికి గ్రామ కరణము గారికి మనస్పర్థ లేర్పడుట

శ్రీ కోటయ్యగారు సతిసుతాదులతో కూడి కాలక్షేపము

గావించుచుండగా । యేట్లూరు గ్రామ కరణము గారికి । తనకు యేదో వ్యవహార బేధముల వలన మనస్పర్థలు యేర్పడుట చేత శ్రీ కోటయ్యగారు యాగ్రామమందుండ నొల్లక సకుటుంబముతో బయలుదేరి । మార్కాపురము తాలుకకు చెందిన తోక పల్లె గ్రామమందుగల తిరుమల దేవాలయములో నివాసము గావించిరి । యాదేవాలయమునందు । రామ భజనలు । హరి కథలు పురాణములు రాగతాళ యుక్తముగ చెప్పుచుండెడివారు । అక్కడినుండి శ్రీ కోటయ్యగారు మరల యేట్లూరు గ్రామమునకు పోలేదు । కుమారులకు గూడపోవద్దని శాసించెను । పంట భూములను గూడ వదలుకొనెను । కొంత కాలమునకు శ్రీమతి సుబ్బమ్మగారు. అనంతరము కోటయ్యగారు పరమపదించిరి । తరువాత శ్రీ నరసింహ్మదాసుగారు శ్రీ శీతారామయ్య సూరయ్యగార్లు తమ చెల్లెలగు శ్రీ శేషమాంబతోసహా సకుటుంబ యుక్తముగ కాలక్షేపము చేయుచుండగా । యర్రగొండ పాలెం దిగువపాలేం గ్రామాధికారుల ఆహ్వానముపైన అక్కడికి వెళ్ళి స్థిర నివాస మేర్పరుచుకొనిరి । అక్కడ శ్రీ శేష మాంబగారు। హరి కథలు పురాణములు వినుట। దేవాలయముల కేగి భజనలు చేయుటయందెక్కువ మక్కువ గలిగియుండుట చూచి యామె వదినెగారలు। నీకు పెండ్లి పెటాకు లేమియు లేవు। చెక్క బొమ్మగా యున్నావు. ఆడదానికి వంట వార్పులు నేర్చుకొని ఇంటి పనులు జాగ్రితగా చేసుకుంటె ముక్తియనునది తనకు తానె వస్తుందియని యనెవారట।

తనను ఈ తీరుగా వదినె గారలు ఈర్షా సూయలతో కనుకొనుటంతయు గ్రహించి భరించలేక। శ్రీ శేషమాంబ గారు అక్కడి నుండి। అయిన వోలు గ్రామమునకు వెళ్ళి అక్కడ తన చెల్లెలు భర్తయగు శ్రీ రాఘవయ్యగారి దగ్గర। ఉపనిషత్తులు కావ్యాది గ్రంథములు। భారత భాగవత రామాయణములను చదువుచు వినుచు। కవిత్వ లక్షణములను నేర్చుకొనుచు। దైవపూజ భజనలయందే కాలయాపన గావించుచుండెనట। అప్పుడప్పుడు యర్రగొండ పాలెమందుగల తన అన్నగారి దగ్గరకు వచ్చుచుండెడిది। శ్రీ శీతారామయ్యగారు ఈమె యొక్క మేధాశక్తిని పాండిత్యమును తత్వజ్ఞాన చింతనను గమనించి। వేదాంత సారమును భ్రాంతి రహితాచల పరిపూర్ణ భావమును బోధించి। యీ తత్వజ్ఞానము వృధాజేయక ప్రజలకు బోధించి। వారిని దైవచింతన మార్గములో యుండునట్లు చేయుమని అనుజ్ఞ యొసంగి ఆశీర్వదించిరి.

శ్రీ శేషమాంబగారు మునిదేవుని పల్లె చేరుట

కొన్నాళ్ళ తర్వాత శ్రీ శేషమాంబగారు।అన్నగారుండిన యర్రగొండెపాలెమునందుండ నొల్లక । మరి చెల్లెలు నాగమాంబ రాఘవయ్యగారి అయిన వోలు గ్రామమునందుండ ఇష్టములేక । తన గురువైన అన్న శ్రీ శీతారామబ్రహ్మముగారి ఆజ్ఞ ప్రకారము । "చాలునె సంసారసాగరము। మానస మంచి మార్గ

మున్నది మరియు గోప్యాము" యనియనుచు తత్వబోధ ప్రచారము గావించుతు। భక్తుల కోరికలపై నందికోట్కూరు గ్రామమునకువచ్చి అక్కడ కొన్నాళ్ళుండి। కర్నూలు మహబూబు నగరు హైద్రాబాదు శంకర్‌పల్లి మీదుగా మునిదేవునిపల్లె సమీపమున కొండదేవుని గుడియను శివాలయమును చేరుకొనెను। అచ్చటి గ్రామస్థులు యీమెకు సుస్వాగతము పలుకుచు యామె పరిచయముగోరి వూరుపేరు వగైరా అడిగిరి। అందుకు శ్రీ శేషమాంబగారు। తానురచియించిన బ్రహ్మైక్య బోధయను గ్రంథమున తన జన్మవృతాంతమును గురించి చెప్పుకొన్న రీతిగా వారికి వివరించి చెప్పెను। ఇల్లును గ్రామమును బంధువుల నందరిని విడచి। గురువును గురువాక్యమును నమ్ముకొని అన్నిటికి శేషించి యున్నది గాన। శేషమాంబయను నామము యీమె యెడల సార్థకమై యున్నదని కీర్తించుచు। ఆమెయెడల భక్తి ప్రపత్తులుగలిగి వినయ విధేయతతో మెలగుచుండిరి.

నైజాం సైన్యము వారినుండి తప్పించుకొనుట

కొన్నాళ్ళ తరువాత వకనాడు నైజాం సైన్యము హైదరాబాదు నుండి బీదరుకు పోవలయునని ఉత్తర్వుకాగా। యా మార్గమున। మునిదేవుని పల్లెమీదుగా యున్నందున। ఇక్కడ ఒక బ్రాహ్మణస్త్రీ। బ్రహ్మచారిణియై। కాషాయ వస్త్రములు ధరించి। వేదాంత ప్రచారము చేయుచున్నదని। కొండ దేవుని

శివాలయములో యుంటుందను సంగతి గూఢాచారులవలన। యాసైన్యాధికారియగు కెప్టన్‌కు తెలిసి। ముందునకు పోవలసిన ప్రయాణమును అంతకె నిలుపుదల గావించి। యాబ్రాహ్మణస్త్రీని యారాత్రి తానుభస చేసిన బిఢారమునకు తోలుకరావలయునని తన సైనికులలో కొందరి కాజ్ఞ ఇచ్చినట్లు శ్రీ శేషమాంబగారి భక్తులలో కొందర్కి తెలియగా నంతలో వారువచ్చి యామెకీ సంగతంతయు తెలుపగా। కొండమీది గుడిలో మనము భజనలు చేయుచుండినవిని। యాసిపాయిలు కొండమీదికి వచ్చిన ప్రమాద మగునుగాన। కొండ క్రింద మురాదల్లి చేనులో సాయంత్రము భజనలు చేయుదమని భక్తులతో అక్కడ భజనలు చేయుచుం డగా। అక్కడికి కొంత దూరాన। గుర్రపు సకిలింపులు కాలి నడక శబ్దములు వినరాగా। చేయుచున్న భజనలు చాలించి। శ్రీ శేషమాంబగారు భక్తులతో ఇటులన్నాది.

కం॥ మానంబేతోడపుసతులకు। మానమే ప్రాణా
ధికంబు మానమఖిలస। న్మానములకు మూలం
బగు। మానరహితమైన బ్రతుకు మానినికేలా॥

యని। అలనాడు సీతమ్మను చెరబట్టి రావణాసూరుడు। ద్రౌపదిని మోహించి కీచకుడు। యామెను అవమానించిన దుర్యోధన దుశ్శాసను లాదిగాగల వారందరు తగుచాస్తి బొందినట్లు। తద్విధముగ నన్ను చెరబట్టదలంచిన యీకెప్టన్‌కుగూడ తగుశిక్ష తప్పక కలుగుతుంది ఇది సత్యము। ఆచార్యానుగ్రహము.

అయినను జన్మించిన మనకు మరణము తప్పదు। యీనాడు సైనికులచేత చిక్కకుండ యేవిషజంతువు చేతనైన మరణించినను మంచిదే గాన నేను యీరోజు నాగురువుగారి ఆత్మలో చేరవలసి యున్నదేమో। యీ కొండ ప్రక్కనగల వాగు బొరియలో తలదాచు కొనుటకు వెళ్ళుచున్నాను। మీరందరు మీ త్రోవనపోండి। బ్రతికియుండిన మరల కలుసుకుందామయని శ్రీ శేషమాంభగారు నాగజెముడు పిచ్చితుమ్మచెట్లగుండా ఆనప అలసంద తీగెలలో దూరుకొనుచుపోయి యాకొండ నంటియున్న। మునిపల్లెవాగు బొరియలో చేరుకొని। ద్వారమునకు కొంత రాళ్ళుమట్టిని అడ్డముగా పెట్టుకొని। తాపలము ఆకుకొమ్మలను పరచుకొని మరికొన్ని కొమ్మలను పైన కప్పుకొని పరుండినది కాని నిద్రపట్టలేదు। అనేక విధములైన ఆలోచనలతో పట్టుచీరలుకొని। నగలుపెట్టుకొని। కొప్పువేసుకొని పూవులు ముడుచుకొని। నుదుట బొట్టు కన్నుల కాటుక ధరించి నలుగురిలో విలాసముగ నుండవలసిన దానను। యీనాడిట్టి అవస్థలో నుండవలసెగదా। ఆహా విధివిలాసమెంత బలీయమైనదని। తనలో తాననుకొనుచు దైవచింతన చేయుచు తుదకు వేదాంతార్థము స్ఫురణకు తెచ్చుకొని। జరుగనున్నదేమో జరుగుగాకయని యారాత్రింతయు కాలము గడుపుచుండెను.

కెప్టన్ ఆర్డర్ ప్రకారము సైనికులు శ్రీ శేషమాంభ కొరకు కొండపైన క్రింద దేవాలయములో గుడినెలలోయెక్కడ

సైన దాగియున్నదేమోనని వెదకి వెదకివేసారిరి। కనపడిన వారినందరిని అడిగిరి హింసించిరి కొన్ని దుష్ట ప్రవర్తనలను గూడ సలిపినారట కాని శేషమాంబగారి జాడ పొడలేమియు దొరకనందున। యాసైనికులుపోయి కెప్టన్‌నుకు తాము గావించిన ప్రయత్నమంతయు విఫలత్వమేనని విన్నవించగా యాతడు మండిపడి। తుమ్‌సబ్ బేవఖూఫ్‌హై। యేక్ బొమ్మన్ లడ్కికో నహిపకడ్‌సకె। ఫలో అభీ బీదర్ ఆధారాస్తాహై। జరూరు జానాహై। యని కోపోద్దితుడై సెలవీయగా। అక్కడి నుండి సైన్యమంతయు తరలి దారిలో కొండలు అడవులు వర్షము గాలిధూలి గాఢాంధఃకారము ఇత్యాదులవలన ప్రయాణమునకంతరాయమేర్పడి। గుర్రములు నడవలేక మందు గుండులు తినుబండారములు। దుస్తులన్నియు తడిసి కష్టముతో మరునాడు సాయంత్రము వరకు సైన్యము బీదరుకు చేరుకొనగా। ఆలశ్యమైనందున సైన్యముయొక్క వ్యవస్థంతయు విఫలమాయినని। ఢిల్లీలోని పెద్ద పెద్ద వారందరు యా కెప్టన్‌ను పదవీచ్యుతునిగా చేసినారని తరువాత మునిదేవునిపల్లె గ్రామస్థులకు తెలసి। మగువ కంటినీరు మంటలు రేగించు। యనియు। చేరుపకురా చెడెదవుయను సామెతలు సత్యమేనని యనుకొన్నారు.

తెల్లవారి శ్రీ శేషమాంబ భక్తులను కలుసుకొనుట

తెల్లవారిన తరువాత శ్రీ శేషమాంబగారి భక్తులకు। సైనికులంతా వెళ్ళిపోయారని తెలిసినంతనే యామునిపల్లెవాగు

వొద్దువకువెళ్ళి ఆమెజాడకై వెదకుచు.

తెల్లవారెను మోహతిమిరంబెల్ల బాయెను।
జ్ఞాన ఉదయంబెల్ల ప్రబలంబాయె తన
మనసెల్ల స్థిరమాయెన్। ఆత్మ మేలుకొనవే॥

యని ఆమె రచియించిన సుప్రభాతంబను పాటను పాడుకొను చుండగా। యాపాట శబ్దమునువిని। తన భక్తులు గానముచేయు చున్నారని తనకొరకై వెదకుచున్నారని। సైన్యమంతయు వెళ్ళి పోయి యుండవచ్చునని గ్రహించి శ్రీ శేషమాంబగారు। తాను తలదాచుకొనిన బోరియలో నుండి బయటకురాగానే। భక్తులం దరు యామెను కలుసుకొని। గండము తప్పిపోయిందని సంతో షించిరి.

శ్రీ శేషమాంబగారు యెనికెపల్లి గ్రామమునకు వెళ్ళుట

శ్రీ శేషమాంబగారు। అక్కడయున్న భక్తులతో కూడు కొని భజనలు చేయుచు। చేయించుచు భగవద్భక్తిని గురించి। వేదాంత తత్వ సారమును గురించి ప్రజలకు తెలుపుచు। పరి పూర్ణ గురుబోధ ప్రచారము గావించుచు। సదాశివపేటకు రెండు కిలో మీటర్ల దూరముననున్న యెనికెపల్లి గ్రామము చేరుకొ నెను। అక్కడ ఆమెయున్న కొద్ది రోజులలో శంకరాచారి పీఠ స్థుడుయగు స్వాములవారు వచ్చియుండిరి। వారిని దర్శించుటకు

శ్రీ శేషమాంబగారు వెళ్ళి తలముండనముతో కాషాయ వస్త్రములు ధరించిన యాస్వామినిగని హరిగురు శ్రీ శీతారామాయ నమః। యని అభివాదము తెల్పెను। ఆస్వాములవారు ఆమెతో కుశల ప్రశ్నలు గావించెను। తరువాత శ్రీ స్వాములవారు శ్రీ శేషమాంభగారిని గురించి అమ్మా నీవు యీకాషాయ వస్త్రములు ధరించియున్నావు। మరి వేదాంత ప్రచారముకూడ చేయుచున్నావని విన్నాను। అయితే అలంకార సంబంధంబైన యీ కేశసంపద నీకింకమెందులకుయని ప్రశ్నించాడు। అందులకు అమ్మవారు। స్వామి పరమాత్మ సృష్టిలో చర్మముగల ప్రతి జంతువునకు। కేశము లుండుట సహజ ధర్మమైయున్నది। అయిన నాకి అలంకారముతో అవసరములేదు। ఇప్పుడే మీ సన్నిధి యందు పెరికివేసెదను కాని। ఇకముందవి పెరుగకుండునట్లు చేసెదననీ। మీరభయం బిచ్చితిరేని ఇప్పుడే తీసివేసెదనని యనగా స్వామి వారందులకు మాటపలుకక। మౌనముగా యుండుటనుచూచి అమ్మవారట నుండిలేచి తన నివాసస్థానమునకు వెళ్ళిపోయెను। ఆపైన ఆస్వామివారు తనలో తాను పక ఆడకూతురును। అవమానించితిని గదాయని అనుకొనెను। ఆరాత్రి ఆయనకు కడుపులో శూలనొప్పి యేర్పడెను। తనకు తెలిసిన చిట్కా వైద్యముతో యాబాధ తగ్గలేదు। స్వామి పడుచున్న బాధనుచూచి అక్కడున్న భక్తులు। శ్రీ శేషమాంభగారి జీవిత విశేషమును। గురువాక్య వేదాంత విచారణాది నిష్టాగరిష్టతను।

నిగ్రహానుగ్రహాది శక్తిని గురించి వివరించి చెప్పగా। ఆమెను పిలిపించిరి।

శ్రీ శేషమాంబగారు। స్వామివారు పడుచున్న బాధను చూచి। అయ్యాలారా। యేబాధలెరుగని। యేబాధలు కలిగించని బోధస్వరూపుడైన మద్గురు దేవునివలన గాని తద్బోధ పరులైన వారివలనగాని। యెవ్వరికిన్ని యేలాంటి బాధలు కలుగనేరవు। అయినను। యేబోధ శిష్యులకుగల యీబాధలదీర్చ వేసునదె సద్బోధా। యనున్యాయమున అట్టి సద్బోధను ప్రసాదించిన నాగురుదేవుని కృపవలన। ప్రస్తుతము యీ స్వాముల వారికి కలిగినబాధ సమసిపోవుగాకయని స్మరించెదనని వకతులసి దళమును నీటిలోవేసి। గురుదేవుని తలంచుకొని।

శ్లో॥ అకాల మృత్యు హరణం। సర్వ వ్యాధి నివారణం।
సమస్త పాపక్షయకరం। శ్రీ గురు పాదోదకం పావనం శుభం॥

యని ఉచ్చరించుచు। ఉద్ధరిణితో మూడుసార్లు యీ స్వామి వారి నోటిలో వేసెను। కొంతసేపటికి యీ స్వాములవారు నెమ్మదిగా లేచి। శ్రీ శేషమాంబగారికి ధన్యవాదములు పలుకుచు। అమ్మా నీ యునికీ యేలాంటిదోయని పరీక్షించుటకై। నీకు యీ క్లేశ సంపద యెందులకని యంటిని అయిన నీ యొక్క అహం రహితాచల పరిపూర్ణ బోధస్థితి అర్థమైనది। వేదాంత ప్రచా

రమునకు తగిన సమర్థురాలవు। నీ కేమిటను యెవ్వరితోను అడ్డుదగులజోదని ఆశీర్వదించెను అంతటితో శ్రీ శేషమాంబ గారు యీ స్వాముల వారి ప్రశంశానీయమైన పలుకులకు మదిలో పొంగక । కృంగక । ధన్యవాదములు తెలుపుచు అట నుండి భక్తులతో వెళ్ళి। నాటినుండి తలకేశములను ముడివేయక విరియబోసుకునె యుండెను।

ఇట్లు శ్రీ శేషమాంబగారు। తన గురు కృపాలబ్ద జ్ఞానము చేత। వేద వేదాంత సిద్ధాంతములను। ఉపనిషదార్థములను పరిశోధించినదై । ద్విపద రూపమున బ్రహ్మైక్యబోధయను గ్రంథమును। తత్వ కీర్తనములను ఆంధ్రమున సులభముగా తెలియునటుల రచియించిరి। అక్కడక్కడ భక్తుల కోరికలపై సంచరించుచు బ్రహ్మ విద్యను ప్రచారము గావించుచుండెను। ముఖ్యమైన భక్తుల అంతరంగమును శోధించి భ్రాంతి రహితాచల పరిపూర్ణ బోధను జేయుచు ముక్తి ప్రదాయిని యని కీర్తిగాంచెను। ఇంతియే గాక తన భక్తులలో । చిన్న మంగళారము యను గ్రామమునగల శ్రీమత్ గుమ్మెళ్ళ భారవెంగ ప్రభువుల వారికి। మధునూరు శ్రీ గోపాలాచార్యుల వారికి।మునిదేవుని పల్లెయందు శ్రీ చంద్రమాంబగారికిన్ని సర్వ ధర్మ మర్మంబుల దెల్పి । బోధాధికారం బొసంగి। యేమిటను మీకు భయంబులేదని అభయంబిడిన అచల గురు స్వరూపిణియగు। అమ్మవారు తుదకు సదా శివపేటకు సమీపమందున్న । యెనికెపల్లి గ్రామమునె చేరు

కొనెను। అక్కడయున్న శంకర మఠములో పడమర దిశయం దున్న శివాలయము కెదురుగ తూర్పునగల మండపమునందు। భక్త మండలితో గూడుకొని భజనలు చేయుచు గురుధ్యాన నిమగ్నమై। సహజా మనస్క పట్టాభిషిక్తురాలై। యా మండ పమునందె వ్రాలి। 1888లో పరమపద మొందెను.

భక్తులందరు శ్రీ శంకరమఠముయొక్క దక్షిణ ప్రాకార మునకు రెండడుగుల దూరమున యామహాయోగిని యొక్క సమాధిని స్థాపించిరి। ఇప్పటికి యామె సమాధి స్థానమందే కాక। సాంప్రదాయక గురుభక్త జనులందరు। ఆమె ఛాయాపట ముల నుంచుకొని ఆరాధించుకొనుచున్నారు। అట్టి కారణ జన్ము రాలైన సద్గురు మాతా శ్రీ శేషమాంబగారి పాదపద్మములకు వందనములొనర్చి యామహాతల్లి యొక్క దివ్యాను గ్రహము రాగోరుచు యామె జీవిత చరిత్రను ఇంతటితో విరమింతును।

గద్య

శ్రీ మత్పరశురామ వంశాబ్ధి చంద్రిండనబరగు శ్రీ కోటేశ్వర సుబ్బమాంబగర్భ జనితులగు। శ్రీ నరసింహ్మదాసు। శ్రీ శీతారామస్వామి। శ్రీ సూరయ్య శేషమాంబ శ్రీ నాగమాంబ గారిలో। శ్రీ సూరయ్యగారి సంతతికి చెందిన వాడనగు నేను। మావంశోద్భవయగు శ్రీ శేషమాంబగారి జీవిత చరిత్రను ఆమె రచియించిన బ్రహ్మైక్య బోధయను గ్రంథాధారమునబట్టి। మరి

యామె నివశించిన గ్రామంబులకువెళ్ళి అక్కడ శిష్య ప్రశిష్యాది సాంప్రదాయక గురుబంధు జనులను కలుసుకొని వారికి తెలిసినంతమట్టుకు సంగ్రహించి వ్రాయబడిన యీ వ్యాస ప్రతిని। ఆమహాయోగినిగారి దివ్య శ్రీ చరణారవిందములకె ప్రథమ పుష్పముగా సమర్పించుకొందును.

ఇట్లు

పరశురాముని శ్రీరాములు

మల్కాజిగిరి, సికింద్రాబాదు

ఓం

శ్రీ సద్గురుభ్యోనమః

బ్రహ్మైక్యబోధ

పూర్వభాగము

ప్రథమోధ్యాయము - సభా విజ్ఞాపనము

(ద్విపద వాక్యాలు)

౧ గురు ధ్యానము

శ్రీగురు పాదముల్ । చిత్తంబులోన
బాగుగా నిలచియు । ప్రస్తుతించెదను
పరమగురువుల నెపుడు । ప్రార్థనజేసి
అరుదుమీరగ పరం । పరగురువులవేడి॥

౨ సకల దేవతా ప్రార్థనము

కార్యసిద్ధికిసై । గణనాధునుదలచి
ఆర్యుల స్తుతియించి । అల సరస్వతిని
కొనియాడివ్యాసుల । కూర్మినుతియించి
అనువొంద వాల్మీకి । నతిభక్తివేడి

శ్రీరామచంద్రుల । చిత్తమందునిచి
ఆరూఢికవులకు । అతిభక్తి మ్రొక్కి
సాధుజనములకెల్ల । సాష్టాంగమిడియు
వేదాంతజనముల । వినుతి సేయుచును

౩ కథా ప్రారంభము

సకల వేదాంతార్థ । సారమంతయును
అకలంక బ్రహ్మైక్య । మనుభవబోధ
ఒప్పయినద్వైపదగా । వర్ణింతునిపుడు

౪ అచార్యానుగ్రహము

తప్పునేనెరుగను । తాత్పర్యమెరుగ
పరమదయాళుండు । భక్తవత్సలుడు
పరశురామాన్వయ । పాదోధిసోము
డైన శీతారాము । లాప్తముగనన్ను
కనుగొని పిలిచియు । కరుణతోడుతను
పరమ రహస్యమౌ । భావమంతయును
అరుదుమీరగనాకు । అంతయుజెప్పి
పరిపూర్ణమైతాను । బయలులోగలసె

౫ అచల పరిపూర్ణస్థితి

ఎరుక మరుపులులేక । యేకస్వభావ
డై యుండునంతలో । అతిమోదముసను
పాయక యాభావ । పద్ధతిదెలిసి

౭ గురువాజ్ఞ

తెనుగుగానందరికి । తెలియునట్లుగను
వినిపించబూనితి । విశదంబుగాను
శ్రీగురువాజ్ఞనే । శిరసావహించి
బాగుమీర ప్రపంచ । పద్ధతెల్లనిన
విదితంబుగామీకు । వివరింతునిపుడు

గద్య

శ్రీమత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్యబోధ
ద్విపదవాక్యము పూర్వభాగ
ప్రథమాధ్యాయము
సభావిజ్ఞాపనము
సమాప్తము.

ద్వితీయోధ్యాయము

గురుశిష్య అన్యోన్యదర్శనము

౧ ప్రపంచోత్పత్తి లక్షణము

(పరిపూర్ణ భావము)

ఆదికాలమునందు । ఆదియేమిలేక
అంతటనిండియు । అమలమైయుండి

(ఎరుక భావము)

యంతట తనకుదా । ఆత్మయుబుట్టె
ఆయాత్మవల్లను । ఆకాశమపుడు
పాయక జనియించి । ప్రఖ్యాతిగాను
ఆకాశమునబుట్టె । అప్పుడు వాయు
వాయువందుననగ్ని । వరుసనుదయించె
ఆయగ్ని వల్లను । అప్పుజనియించె
నాయప్పువల్లను । నవనిజన్మించె
నవనియందునధాన్య । మప్పుడుద్భవించె
యవరసాన్నములయ్యె । నారసంబునను
దేహంబులై బుట్టె । తేజంబుగాను
మోహంబు కామంబు । ముదముతోగలిగె

౨ జన్యహేతు లక్షణం

ఇదిగాక జన్మమున । కింకొకవిధము
సదమలవేదాంత । శాస్త్రములయందు
ఆయాత్మయందున । అప్పుడుమాయ
మాయ యందజ్ఞాన । మపుడుద్భవించె
ఘనముగా నజ్ఞాన । మున దోచెనపుడు
వినయంబుగా నవి । వేకంబునందు
అభిమానమునదోచె । నందునరాగ
మభినుతించ జనించె । నంతమీదటను
రాగమువలన క । ర్మలుజనియించె
బాగుగ కర్మల । బరగె దేహములు
ఈ విధంబునబుట్టె । నీ ప్రపంచంబు

౧ జీవధారము

అమలమై జనముల । కాధారమగుచు
అన్నమే కానిమరి । అందేమిలేదు
అన్నరసముచేత । అఖిల మానవులు
పుట్టుచు గిట్టుచు । పెరుగుచుండుదురు
ఇట్టిది మాయయన । ఏర్పరుపలేక
"అన్నదాద్భూతాని । సమరజాయంతే
అన్నేన జీవంతి" । యనిశ్రుతిబలుక

అన్నముగలిగిన । నదిదృఢంబగును
అన్నములేకున్న । నదిసన్నమగును
అన్నముగావలె । అంత్యముదాక
ఎన్ని విధములనయిన ఏర్పరుచుకొనుచు
పన్నుగాగురుజేరె పద్ధతెరుగకను

౪ అష్టపాశములు

కన్న తల్లియు తండ్రి కడు భార్యయనుచు
తన సహోదరులంచు తన పుత్రులనుచు
తన గృహంబనుచును తన ధనంబనుచు
తగిలి మమతచేత తన్నుకాడుచును
మిగుల వగలనుజెంది । మిడుకుచుందుదురు

౫ పామరత్వము

తన్నుదా తెలియక । తనగర్వమునను
కన్నరాళ్ళకు మ్రొక్కి । కడగానలేక
తల్లెవరో తండ్రెవరో । తనపుత్రులెవరో
వెళ్ళిపోయెడువేళ । వెంటనురారు

౬ కర్మానుభవము

తనపూర్వకర్మంబు । తాననుభవించ
కనుదప్పిపోదురా । కడకేగుదనుక

౭ నిత్యానిత్యవేకము

అనిచాలనూహించి । ఆత్మలోపలను
తనువనిత్యంబని । తాత్పర్యమెరిగి

౮ గురుని ఆశ్రయించడము

పరిపూర్ణగురుజేరె । పద్ధతెట్లనిన
గురిగాను జెప్పెద । కూర్చుండివినుము
తనగృహంబగ్నిచే । దగ్ధంబుగాగ
తనువు తప్పించుక । తాపరుగెత్తు
విధమునగురుజేరి । విశదంబుగాను

౯ శరణాగతి

సాధన లేకుండ । భోధింపుమనుచు
ద్వాదశసాష్టాంగ । దండముల్ జేసి
వివిధ శుశ్రూషలు । వేర్వేరవాటి
విధమెట్టిదనినవే విన్నవించెదను

౧౦ చతుర్విధ శుశ్రూషలు

(ఆత్మ శుశ్రూష)

గురువుకోరిన కోర్కె । కొనసాగగాను
అరుదుమీరగ సేయు । టదియాత్మ సేవ

(అంగ శుశ్రూష)

పాదాది మస్తక । పర్యంతమునను
మోదముగ అభ్యంజ । నాదికృత్యముల
అన్నిటి సేయుట । యదియంగ సేవ

(స్థాన శుశ్రూష)

అన్న పానాది గృ । హాదులయందు
సమ్మతిగ మనసుంచి । సరిగచేయుటయు
నియమమ్ముగా జరుపు । టయస్థానసేవ

(భావ శుశ్రూష)

తన తల్లిదండ్రులు । తన సతి సుతులు
ధనము మనంబును । తన శరీరమును
మనసుతో గూడియు । మరి గురుని సొమ్ము
అని తెలిసి యుండుటే । నది భావసేవ
ఈ విధంబున సేవ । వెలమి సేయుచును
భావజ్ఞుడగు గురు పాదములకొరిగి
పదిరెండు మారుల పడుచు లేచుచును
పదిలముగ చేతులు । పట్టుకనిలచి

౬౧ శిష్య విజ్ఞాపనము

మొరపెట్టుకోవలె । మోహంబు విడచి
సరగున గురుపాద । సన్నిధియందు

సదమల వేదాంత । సార అతీత
సాధు హృదయ నిలయ । సత్య స్వరూప
హే సద్గురు ప్రభు । హే పరమ పురుష
వాసనా త్రయముల । వడిబడి దిరిగి
తాపత్రయాగ్నిచే । దరిగానలేక
పాప పుణ్యంబులు । పరగనేయుచును
కర్మ త్రయంబుల । కడతేరలేక
దుర్మతినై మది । తోచగారాని
మలములు మూటిలో । మమతచే మునిగి
కులగోత్ర సూత్రముల । కూడి చరించి
ఈ షణత్రయముల కెదురొడ్డలేక
అట్టి షడూర్ముల । ననుభవించుచును
అష్టపాశములను । అరికట్టుదగిలి
దుష్టులతోగూడి । త్రోవ తెలియకను
ఇచ్చట పొడగంటి । ఈ వరకు మిమ్ము
మత్సర ముంచక । మర్మంబు దెలిపి
నన్ను రక్షించవే । నా తండ్రియనిన

౨౨ త్రివిధ దీక్షలు

పన్నుగా గురుమూర్తి । భక్తునియందు
సదయుడై శిష్యుని । సద్భక్తి మెచ్చి

ఆదరకుమని చెప్పి । అతిథి రమ్మనుచు
స్వస్తికారోహణ । స్పర్శ దీక్షత్రయం
స్వస్తముగ గావించి । సరగునకృపచే

౧౩ హస్తమస్తక సంయోగము

తనహస్త మతనిమ । స్తకమునబెట్టి
అనుమాన ముడుగుమని । అప్పుడిట్లనియె

౧౪

కారణదేహంచి । తృళలెల్లనీకు
ఓరిశిల్లగజేతు । ఒక్కపెట్టనుచు
మనసుకుదురగజేసి । మాయనుబాపి
మునుసాంఖ్య, తారక, । ముల, యమనస్క
మనమూడు విధముల । మార్గముల్ గలవు
సాధనపత్వారి । సంప్తిముందు
బోధజేసెదనిపుడు । పొందుగావినుము

౧౫

శ్రీమత్పరశురామ శ్రీనరసింహదాసుగారి సోదరియగు శ్రీశేష మాంబ విరచిత బ్రహ్మైక్యబోధ ద్విపదవాక్య పూర్వభాగ ద్వితీయోధ్యాయము గురుశిష్య అన్యోన్యదర్శనము సమాప్తము.

తృతీయోధ్యాయము-ఉపదేశ క్రమము

౧ సాధన చతుష్టయము

(నిత్యానిత్యవస్తు వివేకము)

సత్యంబు బ్రహ్మం । బసత్యంబుజగము
నిత్యమ్ము తెలియుట । నిదియునునొకటి

(ఇహాముత్రార్థ ఫలభోగవిరాగము)

ఇహమందు ననుభ । వించెడి భోగములును
బహువిధంబగు స్వర్గ । పదభోగములును
త్యాగము జేయుట । బాగుగాఫలవి
రాగమునౌనిది । రమ్యముగనొకటి

(శమాది షట్క సంపత్తి)

శమదమంబులు శాంతి । శ్రద్ధోపరతులు
సమతతోగలుగుట । సరగుననొకటి

(ముముక్షత్వము)

మోక్షంబుమీద । నాపేక్షకానితరా
పేక్షయులేదను । ప్రియమునవొకటి
యివినాల్గు సాధనము । లింపుగా దెలిసి

౨ తత్త్వవిచార సాంఖ్యభావము

అవిరళంబగుసాంఖ్య । మదియెట్టిదనిన
పంచవింశతితత్త్వ । పద్ధతితెలియ
కొంకకజెప్పెద । కొమరొప్పవినుము

(జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు)

కన్నులు చెవులును । ఘ్రాణంబుచర్మ
మెన్నగా జిహ్వయు । నివియుజ్ఞానేంద్రి
యంబులు వాక్కులు । పేర్పడియున్న
పదములు పాణులు । బరగ గుదగుహ్య
ములును కర్మేంద్రియ । ములని చెప్పనగు

(తన్మాత్రలు)

సలలిత శబ్దంబు । స్పర్శ రూపంబు
అంచితమౌ రస । మమర గంధంబు
పంచతన్మాత్రలని । యెంచగాబడును

(ప్రాణాదులు)

ప్రాణమపానంబు । పరగవ్యానంబు
నాణెమౌదానంబు । నమరిసమాన
మనుమిశ్రిమౌ ప్రాణ । ములని చెప్పుదురు

(అంతఃకరణములు)

మనసును బుద్ధియు । మరిహంకృతియును
చిత్తంబు జ్ఞానంబు । స్థిరముతోడుతను
మొత్తమై యివితత్వ । మూలంబులయ్యె
ఇవిపంచ వింశతి । నిన్నిటినెరుగు
ప్రవిమల ఎరుకయే । పరమాత్ముడనియు
యీవిధమున తెలియ । నిదియె సాంఖ్యంబు

౭ ధ్యానముద్ర - మంత్రియోగము

(తారక భావము)

కేవలతారక । భావంబువినుము
స్నాన సంధ్యాద్యను । ష్టానవిధులెల్ల
మౌనముతోజేసి । మరియొక్క స్థలము
జేరియు నరులెవరు । జేరరాకుండ
ఆరూఢియైన । సిద్ధాసనంబునను
కూర్చుండి మంత్రింబు । కూర్మిజపించి
పేర్చిన భక్తితో । ప్రియముగానపుడు
కన్నులుమూసియు । కడువెన్నునిక్కి
పన్నుగా వాయువుల్ । పదియొకటిజేసి
తిన్నగనాసాగ్ర । దృష్టిలోపలను
నున్న హంసనుగని । యోర్పుతోడుతను

౪ రాధాయంత్ర ముద్ర లయయోగము

(షట్చక్రములు)

ఆధారచక్రము । నందుననిలచి
స్వాధిష్టమునకు । సరగుననేగి
ఘనమణిపూరక । కమలముజేరి
అనువుగా నాహత । మచటవిశుద్ధ
చక్రమునకుబోయి । సరగునవాని
ఆక్రమించుకయున్న । ఆజ్ఞేయమునకు
జేరిభ్రూమధ్యంబు । జెందియునున్న
సారమౌ సహస్రార । సరసిజమందు
నుండు రాజద్వార । మొగి అందులోన

(దశవిధ నాదములు)

మెండుగా మ్రోగేటి । మేఘనాదంబు
చిణిచిణీనాదంబు । చిణియనిపలుక
వేణునాదముమరి । వీణెనాదంబు
భేరి శంఖ మృదంగ । భీమనాదములు
ఈరీతి వినుచును । ఇందుపై నున్న
నాదమౌ ఓంకార । నాదంబునందు
పాడుగాయున్నట్టి । బ్రహ్మనుగనిన
నదియె తారకమని । యందురుబుధులు

౫ షణ్ముఖీముద్ర హఠయోగము

ఇదిగాకయున్నది । ఇంకొకవిధము
తనమనసు భ్రూమధ్య । స్థానమందునిచి
అనువైన అంగుష్ట । మున చెవులుమూపి
మధ్యతర్జనులచే । మరికనులమూసి
తథ్యమౌనాశికా । స్థలములనామి
కమున మూసికనీష్ట । కమునవక్త్రంబు
నమరంగ మూసియు । నటపాదములను
గుదగుహ్యములుమూసి । గురుపైనజేర్చి
ముదముతోచూడవి । విధచోద్యములను
సూర్యచంద్రులవలె । చుక్కలవలెను
కార్యమౌ మోహంబు । కరిణినిగనుచు
యెండమావులవలె । యలమెరుపువలెను
నిండు చీకటివలె । నిబిడమైయుండు
మినమినమెరసెటి । మిణుగులవలెను
కనబడియణగుచు । గ్రక్కున నంత
పండువెన్నెలబట్ట । బయలునునపుడు
మెండుగాకనులకు । మిరమిట్లుగొలుపు
అవినేనుగానని । యన్నిటినెరుగు
పరివిమల చైతన్య । భావంబుదెలియ
నదియె తారకయోగ । మనిజెప్పబడును

౭. శాంభవీముద్ర-రాజయోగము

(అమనస్క భావము)

పదపడి కారణ । భావంబు వినుము
అంగంబునందు । ప్రత్యంగంబులోన
సంగతమైయుండు । స్థానంబునందు
సోమ మండలమును । సూర్య మండలము
ఆ మీద నుండును అగ్ని మండలము
పాదుకొని యా మీద బహు ప్రకాశముగ
అది సూక్ష్మరూపమై । ఆడుచునుండు
నదియనివారతూ । కాగ్రంబటంచు
పదపడి శృతులును । పలుకుచునుండు
నదియె విద్యుల్లేఖ । యను నక్షరంబు
నదియె ఆపోజ్యోతి । నదియె ప్రణవంబు
నదెబ్రహ్మమదెవిష్ణు । వదె సాంబశివుడు
అదె జగత్కారణ । మదె సకల జనులు
అదియె ఆత్మానుభవ । మది అమనస్క
మదిదెలియలేకను । అఖిల మానవులు
చెడిపోవుచుందురు । చేసెరుంగకను

గద్య

శ్రీమత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్వి పదవాక్య పూర్వభాగ
తృతీయోఽధ్యాయము
ఉపదేశ క్రమము

సమాప్తము

చతుర్థోధ్యాయము-మతాల లక్షణం

౧ యోగులు

పుడమిలో కొందరు । భూతియుబూసి
పన్నుగా జడలను । బాగుగాబట్టి
తన్నుతా దెలియక । తనవారి విడిచి
ఉండనిల్లునులేక । ఉపవాసములను
పండ మంచములేక । పంచలబండి
పర్వతంబులు గుహలు । బహు వనంబులను
వేర్వేర దిరుగుచు । వేసట బడుచు
ఆకులు అలముల । ఆకలిదీర్చి
కాకులై దిరుగుచు । కడు అవస్థలను
బడిపొరలు చేకాని । పరమందలేరు

౨ జ్ఞానులు

విడిబడి కొందరు । వేత్తల మనుచు
కుండగోలయుబట్టి । నిండవిభూతి
మెండుగాబూసియు । మెడను రుద్రాక్ష
మాలికల్ ధరియించి । మార్గముబట్టి
ప్రోలులు దిరుగను । పోదురుగాని
బ్రహ్మమందాత్మైక్య । భావమెరుగకను

౩ సన్యాసులు

జిహ్వకు రుచిగ । భోంచేసెటి కొరకు
జుట్టు జంధ్యముదీసి । చోద్యమౌ కావి
బట్టలు జుట్టుక । చుట్టాలబాపి
జపమాల ధరియించి । జలజాక్షుస్మరణ
నెపముగా ద్రిప్పుచు । నేత్రముల్ మూసి
నారాయణాయనుచు । నరులుజూడగను
ఊరూరనొకనాడు । ఉచితముగనుండి
భక్ష్యభోజ్యంబులు । పక్వాన్నములను
భిక్షసేయుచు తాము భక్షించుకొనుచు
నుండుటయేకాని । యుచితమైనట్టి
ఘనమైన భావంబు । కానకవారు
ముక్తి జెందెదమనుచు । మురయుచుందురు

౪ తీర్థయాత్రికులు

కొందరు యాత్రల । కురికి మోక్షంబు
అందుకోవలెనని । ఆశజనించి
మందినిగూర్చుక । మార్గముబట్టి
కాశిరామేశ్వర । గయ ప్రయాగములు
ఈశుని సేవించి । ఇలమీదగలుగు
గంగ కావేరియు । గౌతమీకృష్ణ

తుంగభద్రయు యమున । తోయంబులందు
మునుగుటయేకాని । ముక్తి మార్గంబు
గణనసేయరుకండ్ల । కావరమునను
అక్కడక్కడ తిరిగి । అలతురుగాని
చక్కని మార్గంబు । సాధించలేరు

౨ యజ్ఞములు

అజ్ఞానమున కొంత । యజ్ఞములజేసి
ప్రజ్ఞలు బలుకుచు । బహు డాంబికమున
కుండలంబులు చెవుల గునిపియాడంగ
తిండికి లేకను । తిరిగి యూరూర
మెండైన యాగముల్ । మేము జేసెదము
దండిగా ధనములు । తమకు ఇమ్మనుచు
చిక్కు మతములజేసి । చికాకుపరచి
కుటిల వృత్తులచేత । కూర్చిన ధనము
మటు మాయముగదాచి । మరి స్వల్ప వ్యయము
గావించి మరిమరి । గ్రామ గ్రామముల
తీవరంబుగనేగి । తెరువు లోపలను
యెవ్వరైనను ధన । మెక్కువగలుగు
నవ్వ దాన్యునిగని । యచ్చోట ప్రీతి
ఆసన శుద్ధిగా । నందుగూర్చుండి

వేసరికయులేక । వేవురతోను
తా నేయు యజ్ఞంబు । తనయన్నదాన
మాసించు వారల । కర్థిదానిచ్చ
దక్షిణలనుపెద్ద । దడవాత్మమతిని
దక్షుడై మాటికి । తల త్రిప్పి త్రిప్పి
చెప్పుచు యిల్లెల్ల । చేయింపుడనుచు
ఎప్పుడు జనులను । ఎలమి యాచించి
ఇహపర సౌఖ్యంబు । లిచ్చయించుచును
గహనంబులోబడి । తానరు ముక్తి

౬ జంగాలు

చంకను జోలెయు । చక్కగా దొడిగి
వంకర శంఖంబు । నొకచేతబట్టి
పూరింపు కొనుచును । బూడిదెబూసి
పారము దెలియక । బ్రహ్మానుభవము
గోరనేరక తమకు । గురు లింగమనుచు
హరహరా యనుచును । అయ్యలమనుచు
తిరుగుచుందురు గాని । దేహంబు మీరి
హరుడున్న కైలాస । మందుకోలేరు

౭ వైష్ణవులు

బుట్టి ప్రసాదంబు । తట్టెడు దినియు
పట్టె వర్ధనములు । బాగుగా దీర్చి
కట్టిన వస్త్రముల్ । కడుతెల్లజేసి
ఇట్టట్టు దిరుగుచు । నెలమిశ్రీవిష్ణు
భక్తుల మనుచును । పరమపదమయిన
ముక్తియు గానక । మురియుచుండుదురు

౮ మధ్వలు

మరియును కొందరు । మధ్వుల మనుచును
సరగున ముద్రలు । కరమునబూని
అమరంగ గాల్చిన । యంతనే మోక్ష
దముగల్గునని భ్రాంతి । దగులుచేకాని

గద్య

శ్రీమత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్వి పదవాక్య పూర్వభాగము
చతుర్థోధ్యాయము
మతాల లక్షణము
సమాప్తము

శ్రీ సీతారామ పరబ్రహ్మణేనమః

బ్రహ్మైక్య బోధ

ఉత్తర భాగము

(ద్విపద వాక్యము)

పంచమోధ్యాయము-మహావాక్యములు

వినుము శాస్త్రజ్ఞాన । విధమున నీకు
ననువుగా జెప్పెద । నాల్గు వాక్యములు
పజ్ఞానమును బ్రహ్మ । బ్రహ్మాహ మస్మి
తజ్ఞులు బలుకుదురు । తత్వమసి యనుచు
ఆయమాత్మ బ్రహ్మంబు । యనుచు వేదములు

౧ పద త్రయములు

నయముగా బల్కును । నందున మూడు
పదములు గల్గుత । త్పదముత్వం పదము
కదియును అసిపదము । కారణమయ్యె
తత్పద శబ్దమౌం । తర్య మీశ్వరుడు
ఉత్పత్తి త్వంపద । మునను జీవుడు
అసిపద మీరెంటి । కైక్యంబు నగును

వేర్వేర జెప్పెద । వినుమీశ్వరునకు
సర్వజ్ఞ గుణములు । చాలగలిగుండు
మఱుగుచు జీవుండు । మొనసి కించత్వ
గుణముల తోడుత । గూడిచరించు
కించజ్ఞ సర్వజ్ఞకే । క్రియనైక్య
మంచితంబుగగల్గ । దనినను వినుము
వాచ్యార్థమునుబల్క । పరుస విరోధ
మేచాయ గలిగిన । నెరిగిలక్ష్యార్థ
మంగీకరించుము । నది మనస్సునకు
తగగను లక్షణ । తత్వము వినుము

౨ వాచార్థము విడచిన లక్షణము

విడచిన లక్షణ । విధమెట్టదనిన
నడువడి చెప్పెద । నవనిలో భూమి
పుంగవు డొక్కడు । పుణ్యనదియైన
గంగకు జనుదెంచి । గ్రక్కునరాగ
కనియొక బ్రాహ్మణుడు । గంగయందేమి
కనుగొంటివి విశేష కథలని యడుగ
గంగయందునుపల్లె । గలదని చనియె
గంగా ప్రవాహంబు । గలదానియందు
పల్లెయుండుటయును । బహు విరోధంబు

వల్లెయనుచును మదిని । వాచ్యార్థ మొదలి
సంగతి లక్ష్యార్థ । సారముచేత
గంగను విడచియు । గట్టునపల్లె
యని తెలుసుకొనుట । జహల్లక్షణంబు
యని చెప్పుచుందురు । నటువలెత్వంప
దార్థకూటస్థచై । తన్యముగూడ
వ్యర్థమని విడచిన । యలరి మోక్షస్వ
రూపుడు లేకను । రూఢితో జనుట
[illegible]పమచేత గ్రహించి । ఒనరగానున్న
మయమును మొదలుగా । మరియు విజ్ఞాన
మయములు జడభూత । మైనందు వలన
యవి ఆత్మగాదని । యన్నిటి విడచి
స్థావరంబుగనది । స్థానమైయున్నయది
యని తెలుసుకొనుటయు । నదియె లక్షణము

౩ లక్ష్యార్థము విడువని లక్షణము

విడువని లక్షణ । వృత్తాంతమెల్ల
తడయక నీకును । దగనెరిగింతు
మంచె కూతలబెట్టి । మాటలోయర్థ
మెంచగా మంచెపై । మెలగియుందున్న

నరుడు కూతలుబెట్టు । ననుచును దెలసి
అలసత్యజ్ఞాన । మంతయు బ్రహ్మ
మును సచ్చిదానంద । మునుగలసినాటి
ననువుగా విడువక । యానందమయము
నందున ఆత్మయు । జెందియుండుటయు
పొందుగా నైక్యము । పొసగదుదీని

౪ విడచి విడువని లక్షణం

విడచియు విడువని । వెస లక్షణంబు
మదిచెద నీకును । నొక దేవదత్తు
నై దేండ్ల వాసిని । నచ్చట గంగ
నదియందు కనుకొని । నంతట కొన్ని
దినముల కావేరి । తీరమునందు
గనుగొన మనమున । గలగె సందేహ
మాతడె ఈతడని । యారసిచూడ
మాతతమాకాల । మదిఇదిగాదు
దేశముగాదు । ఈ తీరముగాదు
వాసిగా ఇప్పుడీ యీ । వయసునుగాదు
దేశ కాలములీలి । దేరిన నవల
దేశమైనను సంధి । నెనగకయుండు

గనుక నాడు వయస్సు । కాలముతీర
మనువుగా విడిచియు । మరియు లక్ష్యార్థ
భావము చేతను । పరగ గ్రహించి
దేవదత్తుదేయని । తెలసి వాచార్యర్థ
మాయా ప్రతిఫలిత । మైన ఈశ్వరుడు
అయతన సర్వజ్ఞ । త్వాదిగుణములను
అట్టి అవిద్యయం । దమరి ప్రతిఫలిత
మైన జీవునకు । యమరిన కించత్వ
గుణములు గల్గను । కూర్మితోవాటి
గణనము జేసిన । గలుగ దైక్యతయు
ఇచట ఈశ్వరు మహా । నియ్య గుణములను
విడచిన సాక్షియై । వెలుగుచునుండు
తడయక లక్ష్యమై । తన్యంబు దెలియు
జీవు డీశ్వరునితో । స్థిరముగా గలియు
భావింప నంతయు । బ్రహ్మమైయుండు
సత్వరంబుగను ఈ తత్వంబునంత
చెత్వారి వాక్యముల్ । చెప్పుచునుండు

౩ ప్రజ్ఞానం బ్రహ్మయనుశ్రుతి

ప్రజ్ఞానమున బ్రహ్మ । పద్ధతి వినుము
ఏ జ్ఞానమునను । నేత్రేంద్రియ ద్వార

బహిర్గతమయి స్వరూ । పంబున నెరుగు
సహనము శీతోష్ణ । స్పర్శ చర్మంబు
ఏ జ్ఞానమునను దా । నెరుగుచునుండు
ఏ జ్ఞానమున ఘ్రాణ మెరుగు గంధంబు
ఏ జ్ఞానమున జిహ్వ । యెరుగు షడ్రుచులు
ఏ జ్ఞానమునను స । ర్వేంద్రియంబులను
సకల విషయంబులు । సలుపుచునుండు
అకలంక మగుప్రజ్ఞ । మదియేది యనిన
బ్రహ్మంబు యనుచును । బలుకుచునుండు
బ్రహ్మ దేవేంద్రాది । ప్రభృతి దేవాళ్ళ
మానుషాశ్వగవాది । మరి పిపీలికము
అనిస్యూత చైతన్య । మనగను గలదు
"తచ్చైతస్యతా । త్సర్వమే బ్రహ్మ"
సచ్చిదానందమై । సమముగానుండు

౨. అహంబ్రహ్మాస్మి యనుశృతి

అహంబ్రహ్మ పదమున । కర్థమేమనిన
అహంకారమునులేక । నదియును వినుడి
పరిపూర్ణమైయున్న । పరమాత్మ బ్రహ్మ
రూప నామంబులు । రూఢిగాలేక

బుద్ధికి సాక్షియై । పూర్ణమై యున్న
యదె నహం బ్రహ్మంబు । యనుచు జెప్పెదరు
ప్రతిలేని దై స్వతః । పరిపూర్ణమగుచు
అతిశయ బ్రహ్మ । శబ్దంబనొప్పు
"అహమేవ బ్రహ్మ । బ్రహ్మైవాహ" మన్న
అహమస్మి యనెడి । పదార్థంబుమూరు
వాచ్యార్థమనివాటి । వదలి యజ్ఞాని
వాచ్యార్థ లక్ష్యార్థ । వరస నొక్కటిగ
లక్షణంబు గనుసు । లక్ష్యార్థ మెరిగి
అక్షణంబుననె బ్ర । హ్మైక్యంబునొందు

౭ తత్త్వమసి యనుశ్రుతి

తత్త్వమసి యనుశ్రుతికి । తాత్పర్య మనిన
తత్పద, త్వంపద । తగ, నసిపదము
ఏకంబు జేసిన । నెలమి పరిపూర్ణ
మకలంక పరిపూర్ణ । మని చెప్పబడును
తన వివేకంబున । తను చతుష్టయము
గనుగొన్న పూర్ణాధి । కారియై యుండు
ధీమనంబులకును । దేహేంద్రియముల
కమలమ్మె సాక్షియై । యమరి వెల్గునది

అదియె త్వంపదమన । నదియె లక్ష్యార్థ
మదియును దెలయుట । యసిపదమంత్రము

౨ అయమాత్మ బ్రహ్మమను శృతి

అయమాత్మ బ్రహ్మంబు । యనుపల్కు శృతికి
నయముగా తాత్పర్య । నియతి జెప్పెదను
స్వచ్ఛమై సత్యమై । స్వ ప్రకాశమున
యపరోక్షమై నిత్యమై । యమల మగును
నాద్యంత రహితమై । యచలమైయెప్పు
డాద్యమౌనదె అయ । మాత్మ బ్రహ్మంబు

గద్య

శ్రీమత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్వి పదవాక్య ఉత్తర భాగము
పంచమోధ్యాయము
మహా వాక్యములు
సమాప్తము

షష్ఠమోధ్యాయము-పరిపూర్ణ బోధ

౧ ద్వాదశి, షోడశి భావము

అహం బ్రహ్మమునకును । అవల యేమనిన
అహంబ్రహ్మ కావల । అతి రహస్యంబు
పరమ రహస్య మం । దరి కెరుకలేదు
ఏ పగిదనవచ్చు । ఇల వెర్రులకును
సాధుల కెల్లను । సంపూర్ణమగుచు
వేదాంత జనులకు । వెలితి లేకుండు

బ్రహ్మ కల్పనగాదు । ప్రతి యుగముగాదు
నిర్మలంబైనట్టి । నిర్గుణ మగును
ఆకాశమును గాదు । అలవాయు గాదు
ప్రాకటంబగు నగ్ని థయమును గాదు
ఉదకములును గాదు । ఉర్వియును గాదు
సదమల వేదాంత । సారమైయుండు
పగలు రాత్రులు గాదు । పర్వముల్ గాదు
అగుపడుటయు గాదు । అందేమి లేదు
పెరుగుట । విరుగుట । పెంపుట గాదు
సరశపొట్టియుగాదు సన్నమునుగాదు
శ్వేతవర్ణము గాదు । సేవింపరాదు

పీతవర్ణము గాదు । ప్రియమందిచూడ
అతిశయ రక్త । వర్ణంబులు గాదు
మఱి నీలవర్ణమే । మనలేదు తలప
పుట్టుట లేనిది । గిట్టుట లేదు
ఇట్టిదియని మది । నెంచగరాదు
అదియును బ్రహ్మాండ । మంత వ్యాపించి
అదియు పరిపూర్ణమై । అంతట నిండి

౨ సూచన

ఉన్నది పరిపూర్ణ । ముపముచే దెలిసి
ఉన్నది ఉన్నది । ఒక్కటి యగుచు
కన్నది విన్నది । కాదని తెలిసి
ఉన్నదే ఉన్నది । యన్న దృఢ మతిని

౩ కారణము

సకల దేశములందు । సకల కాలముల
సకల వస్తువులందు । చలనములేక
ఏకముగ యుండును । ఏమనరాక
ప్రాగ్ దక్షిణంబుల । పశ్చిమోత్తరము
నాల్గు మూలలమీద । నడుమను క్రింద
కాల త్రయంబుల । కదలక నిండి

సచరా చరంబుల । జాడ నెరుగకను
అచలమై సత్యమై । అమలమైయున్న
ఈ వృత్తి బైలత । పేృమి లేదనుచు
భావింప వలయును । భ్రాంతియు లేక
ఇది ద్వాదశాక్షరి । ఇంకొకటి వినుము
విదితముగ షోడశీ । వివరింతు నిపుడు
కలగన్న గజము । మేల్కాంచిన లేదు
కళికి కర్పూరము । కలసినయట్లు
క్రమముగా శోధించ । భ్రమ యుక్తమైన
ఈ మూలంలేని । గుత్తెరిగే శరీర
మిదియేమి లేదని । ఈలాగుతన్ను
మదిలోన భావించ । మాయతా తోలుగు
భావజ్ఞుడై గురు । పదములు నమ్మి
కేవలంబుగ నిదుర । చావొచ్చు దనుక
వరులెవ్వరైనను । నాల్గు జాతులలో
పరిపూర్ణ బావంబు । బాయకయుంటె
జనన మరణ భ్రాంతి । జెందరు వారు

౪ ఆశీర్వచనము

మనసున సంతోష । మందుదు రెపుడు
సతిసుతుల్ హితబంధు । సంఘంబుతోను

అతులి తైశ్వర్యంబు । లనుభ వించెదరు
మతి మంతులగుచును । మన్నన గలిగి
నీతియు దప్పక । నిర్మలు లగుచు
అండ పిండాండ బ్రి । హ్మాండ భాండముల
నిండి యుండినబైట । నెలమి యుండెదరు

గద్య

శ్రీ మత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రిహ్మైక్య బోధ
ద్విపదవాక్య ఉత్తర భాగము
షష్టయోధ్యాయము
పరిపూర్ణ బోధ
సమాప్తం.

సప్తమోధ్యాయము

గ్రంథకర్త వృత్తాంతము

౧ తల్లిదండ్రులు

వినరయ్య నా జన్మ । వృత్తాంత మంత
అనువుగా జెప్పెద । నమరగ మీకు
పరశు రామాన్వయ । పాదోధి చంద్ర
సురుచియౌ కోటయ్య । సుబ్బమాంబకును
జనన మైతిని నేను । జగము లోపలను
ఘనమయిన కష్ట సు । ఖములను భవించి
చాలు చాలిక నాకు । సంసార మమత
మేలులే దిందులో । మేల్ గనుట యనుచు

౨ గురు దేవతలు

పరశు రామాన్వయ । పతి సీతరామ
గురునకు శుశ్రూష । కోరి కావించి
వారి బోధయువిని । వసుమతిలోన
వారి సత్కృపగొని । వాసి కెక్కితిని

౩ అంకితము

ఊరేమి పేరేమి । ఉండుచే దనిన

ఊప పేరునులేదు । ఉనికెందులేదు
లేక యుండిన లోకు । లెల్ల నన్నెపుడు
శేషమ్మ యమచును । చెలగి పేర్పెట్టి
అనిశంబునను బిల్తు । రందరు గూడి
మునిదేవ పల్లెలో । ముదముతో నుండి
చెప్పితీ గ్రంథంబు । చెవులార వినుడి

గద్య

శ్రీ మత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్విపద వాక్య ఉత్తర భాగము
సప్తమోధ్యాయము
గ్రంథకర్త వృత్తాంతము
సమాప్తం.

అష్టమోధ్యాయము-గ్రంధ ఫలము

౧ ఆత్మానుభవము

ఎప్పుడు ఈ గ్రంధ । మెవరు వ్రాసినను
ఎవ్వరు చదివిన । యెవ్వరు వినిన
ఇవ్వను మతినిదా । మెంత కాలంబు
ఓపికతో ధ్యాన । మొనరించి రేని
ఆ పరమాత్మలో । నైక్య మయ్యెదరు

౨ సత్కవి స్తోత్రము

యతులు గణంబులు । ఎరుగను నేను
అతిశయ ప్రాసమి । శ్రమముల నెరుగ
ఎప్పుడు గురుసేవయే । ఎతి గణము
ఎప్పుడు గురుభజ । నే ప్రాసములను
తప్పులున్నను కవుల్ । తాల్మితో దిద్ది
మెప్పించి ఈ బోధ । మేలుగనరయ్య

౩ సంపూర్ణ కటాక్షము

ఆకాశ మెందాక । అబ్ధు లెందాక
ప్రాకటంబుగ చంద్ర । భాను లెందాక

అందాక ఈ బోధ । ఆనందముగను
సందేహమును లేక । చాల వర్ధిల్లు

గద్యే

శ్రీ మత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంభ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్విపద వాక్య ఉత్తర భాగము
షష్టమోధ్యాయము
సమాప్తం.

శ్రీ సద్గురు పరశురామ సీతారామ చరణార విందార్పణం
సంపూర్ణం

ఓం

శ్రీశివరామ దీక్షిత అచల గురవేనమః

శ్రీమదప్ప బ్రహ్మ గురవేనమః

శ్రీ పరశురామ సీతారామ గురవేనమః

శ్రీ శేషమాంబగారి విరచిత

పరమతత్వములు

౧ కీర్తన

శరణుజేశెదాను గురురాయా । నన్ను చేపట్టుకరుణా విధేయా ॥ప॥ నేరాము లెంచాకుస్వామీ । నిన్ను నెరనమ్మి యున్నానదేమి । నేను నీదానానుసుమ్మి । నీపాదా పద్మము లెనమ్మి ॥౧॥ పరులాబారికినన్ను ద్రోయాకు । నాపాపపుణ్యము లాను ఎంచాకు । పడరానిబాధల బెట్టాకు । యిది పాతాకు రాలానియెన్నాకు॥ శర ౨॥ దండిదాతవానివింటినీ । నీకన్నాదైవములేదంటినీ । నీదాపునే జేరుకుంటినీ । నీవె దయవుంచుమని వేడుకుంటినీ ॥౩॥ క్షుత్పిపాసల కోర్వ్యజాల । నన్ను కష్టపెట్టుట నీకు మేలా । నాభాగ్యముని న్ననేలా । భక్తమానాసహృదయాబ్జాలోలా ॥శర॥ ॥౪॥ చుట్టాపక్కములా నేబాసితి । నా చుట్టున్నా వారివిడనాడితి । నీవెనాచుట్టామువాని మదినుంచితి

నిన్నెంతోనమ్మితీ ॥శ॥ ॥౫॥ నరులాను నమ్మలేదయ్యా। నిన్నె నమ్మితి నాకితరాసొమ్మేలనయ్యా। నన్నుపోషించ నీవెనయ్యా। నేనెన్నెన్నోవిధమూలా నమ్మితినయ్యా॥ శ॥౬॥ నన్నూరక్షించా కయున్నా। నాతిప్పాలుకల్గు అన్యాన్నా। పరులు ఈమాటాలు విన్నా। వారుపకపకనవ్వరోయన్నా॥ శ॥ ౭॥ దేహదారుఢ్యాము బోదా। నేలేవాలెకున్నానువాదా। నన్ను యిహమందువుంచి తేమేధా। నీవు ఇదుగొ రమ్మనిపిల్వరాదా॥ శ॥ ౮॥ నేవాకు రాలానుసుమ్మీ। శేషమ్మజేసిన మనవి చెవునుంచుకొమ్మీ। శాశ్వతపదవినాకిమ్మీ। యీశరీరమె నీదాయసుమ్మీ॥శ॥ ౯॥ పగలు రాత్రిలు నిన్నెమారాను। నీవెపరిపూర్ణ రూపామనియే దాను। పాతాకహరుడావని విన్నాను। సీతరాములె గురుడాను కున్నాను॥ శర॥ ౧౦॥

౨ కీర్తన

సద్గూరురాయుని రమ్మానే। చానానా మనవిగైకొమ్మానే ॥ప॥ త్రివిధావిధదీక్షలొసగ్చెనే। నాశిరమూపై హస్తాము జేర్చెనే ॥౧॥ నాసటాఘాశిత రేఖాదిద్చెనే। నీనోముఫలమె మంచి దానెనే॥ స॥ ౨॥ మూడుమండలమూలు జూపెనే। నద్మిముక్తి కాంతతొ పొందుగల్పెనే ॥ ౩॥ చిన్నానాటినుంచి వున్నానే। నేచింతజేయక నేనుండానె॥ ౪ ॥ వాదాభేదము వదిలించేనే। ప్రణవానాదము చవినినాటించెనే ॥ ౫॥ పతితాపావన బిరుదు వున్నాదే। భక్తపరిపాలన సేయరమ్మానె ॥౬॥ యేడుమేడల

నేక్కించేనే । రొండుకోడెపాముల నాడించేనే ॥౭॥ భ్రూమధ్య
మున చూపునిల్పేనే । మంచిపున్నామ వెన్నెలలోనుంచేనే ॥౮॥
పాతాకముల పారాదోరేనే । బట్టాబయలూలో నామనసు గల్పేనే
॥౯॥ శేషమ్మా మొరవీనుమూనావే । నీకు శేవాకురాలాని చెప్పేవే
॥స ౧౦॥ పరుశురాముని సీతారామునీ। నన్ను పాలించినా గూరు
దేవూని ॥౧౧॥

౩ కీర్తన

యెందుకూ ఈ దేహము। గురుమహిమదెలియనిదెందుకూ
సందేహామూ । యెందుకూ యీ దేహమూ ఇక యెందుకూ
యీ మోహామికను। సందుగొందుల నిండియుండిన సమరసైక్య
ముజెంద కున్నది ॥యెం॥ ॥౧॥ కోటి జన్మములెత్తి। నరగర్భ
మందు నవాటముగాబుట్టి । కాటుకాపక్షులరొంటిని మాటుబెట్టిచూ
చి। త్రికూటమధ్యమునందుయుండిన సూటిదెలియానేరకున్నది॥౨॥
వందనంబులుజేసీ । గురు పాదుకలు తన శిరమునందున మోశీ ।
నిందనిందలదగుల కనుమది సందియంబులుమాని బ్రహ్మ । మం
దుజేరియుండి పరమానందమందు జెందకుండిన ॥౩॥ యెన్ని
జెప్పినగానీ। తనమతము విడువాకుండుటా అదిమేమీ। యెన్ని
విధములనైన పంచా వన్నె చిల్కలుచూచిచూచి । కన్నులాయం
దున్నకాంతిని కలసిమెలసివుండనేరని ॥౪॥ మండలామధ్యాము
నా। యుండీన యాకుండలీపైనున్నా। ఎండమావుల తీగెమెరుపుల
దండిగా గనుగొనుచు బహుగా ॥ నుండవని నీ మదికి దెలిసియు

పండువెన్నెల జూడకుండిన ॥౫॥ చెవినఇల్లాగట్టి। చెప్పేను శేష
మ్మజెప్పిన సూటి । మాటికిమాటికి చూచి చుక్కలకోటి సూర్యా
చంద్ర దన్నులు । గోటమీటుచు దాటిపొయ్యే బాటదెలియా నేర
కున్నది ॥౬॥ పరశూరాముని। పరమైన సీతారాములేగురుడానీ।
పరమ హంసా రూపమయ్యీ బయలులో విహరించు చూమతి ।
పరవశంబై పరమపదమై పరముజెందా నేరకున్నది ॥యెం॥ ౭॥

౪ కీర్తన

ఏమనందూ। సద్గురు మహిమా యెంతానికందూ । అంతా
ఇంతయాని వివరింతామంటెనూ । మంతానమననూ నా మనసే
మిలేదాయ ॥ప॥ యెన్నాగరాదు । వేడుకమీరి యున్నాదిగాదు ।
యెన్నెన్నో జన్మము లెత్తాగగురుజేరి । పన్నుగనేటికి పరిశుద్ధా
మైతిని ॥యె॥ ॥౧॥ చూడాగరాదు। చూపులోన రూపాములేదు ।
చూపురూపులేని సూత్రాముదెలసితె । పాపామెలేదాయ పరము
పదంబాయె ॥౨॥ తత్పదముగాదూ । దాననె వాచాత్వంపద
ములేదూ । అసిపాదమనియేటి ఐక్యా భావముగాదు । అన్ని
దేశములందు ఆవారించిన మహిమ ॥౩॥ నెనేమి లేదు । నీ వనె
మాట నిల్వగరాదు । నీవు నేనులేని నిజభావ మెరిగితె। నిర్వికల్ప
మాయ నిగమాగోచరమాయ ॥౪॥ పలుకాగరాదూ । పరి
పూర్ణమై బాధాయులేదు । పరశురాముల సీతారాముల రూపాము
బయలందైక్యమాయె భావామూ భావమాయె ॥౫॥

౫ కీర్తన

నమః శివాయనవే దేహము నమ్మరాదుగదవే । బొమ్మలలోని యెమ్మెకజూచి॥ నమ్మికై నదిగదవే ॥ప॥ శివపంచాక్షరి మంత్రములోను శివుడున్నాడనవే । శివజీవైక్య సంధానముదెలసితె। శివశివశివశివశివాశివాయని న ॥౧॥ నళినహిరణ్య గర్భలోను హరుడున్నాడనవే । ఆదెసీవార శూకాగ్రంబనుచును । హరహరహరహరహరాహరాయని ॥౨॥ అంగములోపల లింగరూపమై పొంగుచు నున్నాడే । అంగ స్థానము జంగం బెరిగితె। లింగలింగ శివలింగాయని ॥౩॥ పంకజముఖిరో పరాత్పరుడుండె శంకరుడున్నాడే । చక్కనిగుహలో సాక్షిరూపమై। దిక్కుదిక్కు నాల్దిక్కులజూచుచు ॥౪॥ మనసులలోనే మాయరూపమై మర్మము గలవాడే। మనునే అతడని మర్మము దెలిసితె। మహాదేవ మహాదేవ మహాదేవాయనీ ॥౫॥ కనుగొంటీనని కన్నులయందున ఘనుడున్నాడనవే ।కనులజూచితె కీలకమంతయు। ఘంటానాదము గణగణ మోగ్రియగ ॥౬॥ శైవమతము ఈలాగుయనుచు శేషమ్మ జెప్పెగదవే । శరీరమందున్న శాణను దెలసితె శంభో శంభో శివశంభోయని ॥౭॥ పరశురామ సీతారాములు ఈ పద్ధతి తేల్చెగదే । బాగుగ వీటితో పనియేమనచును బయలు లోన నిర్భయలు జూడుమనె॥ నమఃశివాయ ॥౮॥

౬ కీర్తన

తారకనామము దలచితె ముక్తి దగ్గరవున్నాదీ । తారక

నామము తలువని వారిని తరిమెనన్నాదీ ॥౫॥ మోక్షముకావలె నన్నవారికి మోక్షమిచ్చినదీ। కుక్షిలోపలా మర్మముదెలిసితె గూఢమైయున్నాదీ । అంతర్లక్ష్యము చూచిన వారికి రమ్యంబైనాదీ । నిక్షేపంబై నమ్మినవారికి రక్షకమైనాదీ ॥తా॥౧॥ కామముకోరిన వారికినెల్లా కామములొసగినదీ । కామ క్రోధ గుణంబులు విడచితె కనుపడుచున్నాదీ । నేమకర్మములేక జగంబున నిండుకయున్నాదీ । నామరూపములేక చూచితే రమ్యంబైనాదీ ॥౨॥ అర్థముకావలెనన్న వారికి అర్థమిచ్చినదీ । మంత్రిశుద్ధి కొరకు జపముజేసితె శుద్ధంబైనాదీ।చిన్ముద్రలుపట్టి చూచిన వారికి శుద్ధంబైనాదీ । బుద్ధిమంతులై కనుగొంటెను పరిపూర్ణంబైనాదీ ॥౩॥ పంచభూత ప్రపంచంబంతా పరువంబున్నాదీ। సంచిత కర్మము లన్నియుబట్టి ద్రుంచివేసినాదీ । కొంచమనక గురు సూత్రముతోడుత గొప్పైయున్నాదీ । నియమించియు ధ్యానించినవారికి నిర్మలమైనాదీ ॥౪॥ శరణనెవారిని కరుణించెదనని బిరుదువేసినాదీ । సేవజేసి గురుభజనజేసితే శ్రేష్టందన్నాదీ । చెడిపోకను శ్రీరాముని దలచితే శాశ్వతమన్నాదీ । శేషమ్మ జెప్పినా వాక్యములన్ని చెవిజొనుమన్నాదీ ॥౫॥ పరిపరి విధముల ప్రస్తుతిజేసితె పరమైయున్నాదీ । పరశురాములా వారి నోటను పలుకుచునున్నాదీ । సిరులు సంపదల నొసగెదననుచు సిద్ధంబైనాదీ । సీతారాములు నాకుజెప్పితె స్థిరమైయున్నాదీ ॥౬॥

౭ కీర్తన

సర్వసూన్యమె బ్రహ్మంబనుచూ చాటుచుండురోరీ। సర్వప్రపంచం మాయాయని దాని సంది దెలియరోరీ ॥౧॥ దశావతారాల నేటిమాటలు వుత్తవిగదరోరీ డనరమునుల రుషాద్యులందరి జాడలేదురోరీ ॥౨॥ బ్రిహ్మదిందాృ పృిథ్విృతులు అంతా పృికృతి పురుషులోరీ। ప్రకృతికి పరమైయున్నది వస్తువు ప్రేమతోగనరోరీ॥౩॥ ఎక్కడజూచిన పక్కసైయున్నది వేరులేదురోరీ వెలిలో లోపల వెలగుచున్నది వేరులేదురోరీ ॥౪॥ పలుకుల కందక భావమునంటక పరమున్నదిరోరీ। పరమానందము జెందియునీవును బయలుదెలియరోరీ ॥౫॥ పరశురామ సీతా రాములు మనపాలిటగలదోరీ। బాగుగ శేషమ్మ జెప్పిన వినక పరముదొరుకదోరీ। సర్వసూ ॥౬॥

౮ కీర్తన

బ్రిహ్మ మనరా భ్రాంతి విడరా। పరబ్రిహ్మమనరా భ్రాంతి విడరా। అజ్ఞానమనెతిమిరా మంటాకుండియునీవు। ప్రజ్ఞానం బ్రిహ్మమని పలుకుచుండుమురా ॥౧॥ ఆహామానెవ త్రివిడచీ ఆరూనంటాక। ఆహంబ్రిహ్మాస్మని ఆనందించుమిరా ॥౨॥ తత్పాదమనియేటి తాత్పర్యమంతాదె లసితత్వామసియాని తలచూచుండుమురా ॥౩॥ అయిదైదులుయిరుపై అయిదింటి మీరున్న। అయమాత్మ బ్రిహ్మమానె అచలామృతం గ్రోలరా ॥౪॥ పరశు

రామ సీతారాములె గురుడాని। పరగ శేషమ్మ జెప్పిన భావమె నిజమనరా ॥౫॥

౯ కీర్తన

చెప్పరాని మానిపండూ। అదిచెప్పితె జనులాకు తెలివయ్యెయుండూ ॥ప॥ పంచాభూతములకు మించీయున్నదిపండూ సంచీతకర్మముల ద్రుంచివేసినపండు పంచాక్షరీ మంత్రిం పైనా యున్నదిపండు। పరమాభక్తులాకు పరిపూర్ణమయ్యెండు ॥౧॥ నాదు బిందు కళల నంటకుండిన పండూ। వాదా భేదమూల వదలించిన పండు। క్రోధాగుణంబులా కొట్టివేశినపండు సాధూ సజ్జనులాకు సంపూర్ణమైయుండు॥౨॥ అరిషడ్వర్గములానుఅణచీన వాపండు। అరసి త్రిగుణములాను పెరికివేశిన పండు। ఆశపాశమూల కోసివేసిన పండు। దాసులైనవారి దగ్గరనెయుండు ॥౩॥ స్థూలసూక్ష్మ కారణాల మీరినపండు। తుర్యాతీతమై సుషుప్తి జెందని పండు। సురలాకాభేద్యమై చూడరాని పండు। ఆర్యులైనవారి కానందమై యుండు ॥౪॥ ఐదూ వర్ణమూల కావలి దాపండు। హరిహరాదులాకు ఆలవిగానిపండు। అన్నా రామ బ్రహ్మమును భావించిన పండు। అతిగా శేషమ్మాకు అనుకూలమై యుండు ॥౫॥

౧౦ కీర్తన

శ్రీ పరశురామ సీతారామస్వామివారు చెప్పిన వాక్యము

సర్వసూన్యమె బ్రహ్మమయ్యా । వోశిష్య నీకు సర్వసూన్యమె బ్రహ్మమయ్యా ॥ప॥ సర్వసూన్యమె బ్రహ్మం అరమార లేకవున్నది । సరసాముగాను జూచితె సొజ్ఞాచే తెలియవయ్యా ॥౧॥ మూడు గుణాములు బాయవయ్యా । అ మీద నున్నా । మూడు వాసనలు బాయవయ్యా । మూటి నాడూము యున్నా ముక్తి కాంతే మాయా । మూలాము లేని శరీరా మేమి లేదానవయ్యా ॥౨॥ ఆరూ శత్రూలనణ చావయ్యా । నీ లోన యున్నా ఆరు చక్రకములు దాటావయ్యా, మేరు శిఖరామందున్నా మేడమీడికి నెక్కి । మీదా క్రిందా జూచితె మిళితామై యుండు నయ్యా ॥౩॥ అంటి అంటాక యున్నదయ్యా అ రూపామయ్యి కంటికి వెలిగా నున్నాదయ్యా యింటికిలోగాను కంటికివెలిగాను జంటా బాయాక వెనువెంటా నంటున్నాదయ్యా ॥౪॥ పూట్టూ చావూలు లేనీ దయ్యా । ఈ మాటలన్ని వట్టివిగావూ చూడావయ్యా । ఇట్టి తూటాలుమున్న యెవ్వారు జెప్పలేరు । గుట్టూ బట్టూ బయలైనా పోట్టాలో నుంచావయ్యా ॥౫॥ పగలు రాత్రూలు లేసిదయ్యా । పరిపూర్ణమయ్యి బాధా లేమీయు లేనీ దయ్యా । సాధూవర్యాల దగ్గర సంపూర్ణమైనాదయ్యా । భేదా భేదాములాను ఛేదించి వున్నదయ్యా ॥౬॥ రేపూ మాపూలు

లేనీదయ్యా । అపారా బ్రహ్మము । పాపాలోదాపూ అయినా దయ్యా । ప్రాపూ దాపూను లేకా కోపా తాపము లేక । యే ప్రొద్దు జూచినాను । ఏకామై వున్నాదయ్యా ॥౭॥ బయాలే భావాన సేయారయ్యా । బయలూలో బయలై పదమానందాము జెందారయ్యా । ఇట్టిది అని దాన్ని వర్ణింపా రానీదయా । అట్టి వస్తూవ జనులా కగుపడకా వున్నాదయ్యా ॥౮॥ ఎరుకా మరూపూలు లేనిదయ్యా । ఆ పర బ్రహ్మము। యెప్పాటివలెనూ వున్నాదయ్యా । గొప్పా కొంచాముగాకా కోరీ కేమీయు లేకా । తప్పూ వప్పూలు లేక దగ్గార వున్నాదయ్యా ॥౯॥ ఇందందూ ఆనకా వున్నాదయ్యా । సందూ గొందూల సమూరాసమయ్యి యున్నాదయ్యా । నిందా నిందాలు లేక పొందూ కేమీయు లేకా । ఎందెందు జూచినా నీకందందె వున్నాదయ్యా ॥౧౦॥ సేయారాని పనులూ సేయాకయ్యా। సద్గురు నీ సేవాజేసీయుపరమూ నొందా వయ్యా। నా చెల్లెలైన శేషమ్మ జెప్పిన భావమంత । చెవినాటి వినవయ్యా । శ్రేష్టూడ వౌదువయ్యా ॥౧౧॥

౧౧ కీర్తన

సద్గురు సేవకురండీ । మీరు సర్వము బ్రహ్మమనండీ । పాధుల సేవించండీ । మీరు సంతోషము నుండండీ ॥౧॥ అంగడి దేరంబనుటా । యీ దేహముండదని వినుటా । గురు స్మరణ జేయునీనోటా । దురితములు జేరవిచ్చోటా ॥౨॥ మలమూత్రం

బుల గుంటా । మాంస రక్తములపెంటా । దీని మమతవిడిచిని వుంటా । నీవుమరల బుట్టకవింటా ॥౩॥ అష్టపాశములబట్టి అరి షడ్వర్గముగొట్టి । యివి వట్టివనుచు మనసుబట్టి। నీకు బట్టబయలెమరిగట్టి ॥౪॥ పంచకోశములజుట్టి । మీరు పంచేంద్రియముల నేట్టి । పరిపూర్ణముచేపట్టి । యీ పాపములను బడగొట్టి ॥౫॥ పరమభక్తి మీకుండీ । ఆ పరమపదము దెలసుండీ సీతారాములె గురువనుచుండీ । నీవు స్థిరమానసముననుండీ ॥సద్గురు॥ ॥౬॥

౧౨ కీర్తన

చాలునమ్మా సంసార సుఖము చాలునమ్మా । చాలు చాలు సంసార సుఖమూ। మేలులేదు మేననిత్యము। సారెసారెకు గురుజేరి। సత్యము గవర్తించవమ్మా ॥౧॥ వొద్దువొద్దు కుజనుల పొందు రద్దురద్దు । మొద్దువలె యెగిరింతలాడెవు । వద్దు వద్దని చెప్పగాను । కొద్దిగుణములుమాని గురునీవద్దజేరివుండవమ్మా ॥౨॥ పట్టబోకు। పరులనివారనిమాట్టబోకరా। వట్టిమాటలుగావు చెప్పెద । ఘట్టిగా చెడిపొయ్యెదవు విను పట్టు విడుపులులేని వస్తువు। దిట్టముగ తెలసుండవమ్మా ॥చా॥ ॥౩॥ నిందెలేల పొందెదవూ నీ అందమేలా సుందరీమణు లందరికిని వందనంబులు జేసినీ మందిరంబుననుండి గురుగోవింద నామము తలువవమ్మా ॥౪॥ బోటులెల్లా నవ్వెదురూ నీ పాటుకెల్లా। కోటి విధములజెప్ప సనువిన పేటికిని మదముని నోట సద్గురుస్మరణచే ముమ్మాటికి

తరియించవమ్మా ॥చా॥ ॥౫॥ చేష్టలుడిగి। సద్గురువుల సేవజేసి। శరణుజేసి పరముజెంది। చేసిచెయ్యని దానవయ్యి। శేషమ్మ జెప్పిన వాక్యమందున। శ్రద్ధబాల పుంచవమ్మా॥ చా॥ ౬॥ పంత మేలా। పరులకు నిస్వాతంత్ర మేలా। పరిపరీవిధములను జెప్పిన, పరువు బారుచు పొయ్యేదవు నీవు। పరశురాముల సీతారాముల పాదములువమ్మికె నీకు ॥చా॥ ౭॥

౧౩ పూరిరాగం - ఆట తాళము

చాలునే సంసార సాగరమూ। మానసమ మంచి మార్గ మున్నది మరియు గోప్యమూ ॥ప॥

యిక్కడక్కడ తిర్గిబోలూ చిక్కములో చిక్కియున్నావు పెక్కుమాయా విద్యలలోను చిక్కకె చక్కకె। మొక్కకె చాలునె ॥౧॥

నాడునేడని యనక యున్నదీ। నాల్ దిక్కులాకు నాటుకోనినా। నమ్మికైనాదీ। వాటమైనా। రాజ మార్గము। సూటి దెలియా నేర కున్నవు। మాటి మాటికి। జననా మరణాము। మానాదే। పూనాదే। వినాదే ॥చాలునే॥ ॥౨॥

ఇట్టిదాట్టిది యనక యున్నదీ। పాప్రపంచామంతా వొట్టి దాని నమ్మియున్నాదీ। ఇట్టి భావమూనుమున్నా। యవ్వరూ జెప్పగలేదే। అట్టి మార్గాము తెలిసితె నీవు। పుట్టావె। గిట్టావె నెట్టెవే। చాలునె ॥౩॥

అంచు యుందాని । యనక యున్నదీ । పరమాత్మ రూపా మెందుజూచిన సందులేనిది సందేహమూ లేదూ చూడూ సర్వాంతర్యామై యున్నదీ మందబుద్ధి విడచితె దాని పొందేవే। అందేవే । చెందేవే । చాలునే॥

చక్కనీ మార్గమును జూడవే। సంసారమంత యక్కడీ నుంచొచ్చె చెప్పవే। మక్కువతో । గురు వాక్యమూ। మన్ననా సేయుచూనుంటే। దుఃఖమూలుబోయి । బయలులో చిక్కేవే । దక్కేవే । యెక్కేవే ॥చా॥౨॥

కోశమూలబాసి యుండవే । దేశికులాజేరి దోశలొగ్గి దాశి వయ్యేవే ఈ షణాత్రయములానూ విడచియుంటేను నీకూ , శేషమ్మ చెప్పినభావము। చెందేవే పొందేవే అందేవే॥చా॥౬

భయ భక్తుల చేతదిరుగనే । పరశురామునీ సీత రామూల సేవజెయ్యవే । వాద భేదామూలు మాన్ని బోధ జేశి బాధమాన్పి పరమా గురుపూల ముందార నీవు। పాడావే , ఆడావే । వేడావే చాలునే ।

౧౪ బిలహరి రాగం- జంప తాళం

పెద్దలా శేవయందు బుద్ధి నిలుపుకో వలెన్। యిద్దరీ నడుమ యున్నయుక్తి దెలియగావలెన్ ॥పె॥౧॥

మూడు మూడు మూటిజాడ ముందు తెలియగావలెన్ , మూటి నడుమా యున్న ముక్తి। కాంతగనుగొనా వలెన్ ॥పె॥౨

పంచవింశతీతత్వ బాటదెలియగావలెఁ పంచ సంస్కారమునకు । మించియుండగా వలెఁ

అంతరింద్రియము లణంచి । ఆత్మ దెలియగా వలెన్ । సంతసమును గురునిజేరి । సన్నుతింపగావలెన్ ॥పె॥౨॥ వాద భేదములు రెండువదలి యుండగావలెఁ। నాదములో నాదువిని। ఆనంద మొందగావలెఁ ॥పె॥౫॥

ఆత్మశుద్ధిజేసి ఈ । యహములేక పోవలెఁ। అరిషడ్వర్గములందు మనసు । అంటక యుండవలెఁ ॥౬॥

అండమూలోవున్న రూపు దండిదానుకో వలెఁ । దాని ఖండన జేసేటియుక్తి గనవలే సద్గురు కృపఁ ॥పె॥౭॥

బయలులో బయలు నిర్బయలు తాను గావలెఁ బయలు యందు భావముంచి । పరముజెందగా వలెన్ ॥పె॥౮.

పరగ శేషమ్మ జెప్పిన । బాటదెలియ గావలెన్ । పరశు రాముని సీతారాముల భజన సేయాగా వలెన్ ॥పె॥౯

౧౩ రేగుప్తి రాగం - అట తాళము

వేంచేసె నమ్మాలారా । సాద్గురు రాయూడు । వేంచేసె నమ్మలారా ॥ప॥

వేంచేసె నమ్మాలార । వేదమనే అందోళికె మెక్కి । సాధనా చతుష్టయములు। బోరులు వేయగాను। వేంచేసె ॥౧॥

పేరులయ్యేనవారికి। త్రివిధ దీక్షలొనర్చి। తీరైన ఆమనస్క భావము। ధీయుతముగను। తెలిపెదననుచును ॥వే॥౨

మూఢు లయినా వారికి। మూర్తి మార్గా మిచ్చి। మూలమూ లేని శరీరా। మేమీలేదాని చెప్ప ॥వే॥౩॥

రాగ ద్వేషామూల। రావొద్దు వద్దానూచు। బాగైన పరిపూర్ణ భావము। బాలులకై నను దెలిపెదననుచును ॥వే॥౪

శరీరమూ లేక యున్న। శేషమ్ము హృదయామందు। చేతన్యమూ లేదని తెలుసుకొండి జనులారా యనుచూ ॥వే॥

పరమా భక్తులందారు। పరివారమూలు సేయ। పరశూరాముని సీతా రాములు ఇచ్చుటికి। వేంచేసె నమ్మలారా ॥౫॥

౧౭. ఆనంద భైరవి - ఆట తాళము

ఇటువంటి గురు సేవా। యెవరికి దొరకీని। కుటిలా రాహితులయిన గుణవంతులకైకాక ॥ఇ॥ప॥

పద్మాసనమూ వేసి। పణతీ రమ్మానీపిలచి। ముదమూన శిరాముపై। కరశీ హస్తాముంచాను ॥ఇ॥౨॥

తను మాన ధ్యానాములు। ధారాబోయ మానేసు। తరమూగావట్టి మాయను। తలువా వద్దనిచెప్పె ఇ॥౩॥

మూడు దీక్షలొనర్చి। ముందుగా నావాల జేర్చి। మూలమూలేని శరీరా। మేమీలేదాని చెప్పె ॥ఇ॥౪॥

పరమా రాహస్యామీది । మరువ వద్దని చెప్పె । పరము రామునీ సీతా । రామూల జేరుమానె ॥ఇటు ౬॥

౧౭ పంతువరాళి - ఆట తాళము

బ్రహ్మైక్యమెట్లా ఘటించునా । వారి ప్రేమ ఎందుకు తొలగించునా ॥ప॥

బ్రహ్మైక్యభావము బ్రహ్మవేత్తల కెరుక । ఇమ్మహిలో నుండే హీనుల కేమెరుక ॥బ్రహ్మైక్య॥౧.

వేదముల్ చదివీననేమి । వెనుక – యాగాముల్ చేసిన నేమి । వేదవేదాంత వినోదము తెలియాక । వాదభేదములాలు-వద లాని వారికి ॥బ్ర॥౨॥

ముని వేషములు దాల్చితేమి । ముక్కు మూయూచు గొణిగితేనేమి। ముక్తి మార్గామనే మూలము దెలియాక । మూఢ చిత్తులయ్యి । మణిగేటి వారికి ॥బ్ర॥౩.

యాత్రాలు దిరిగిననేమీ । యోగభ్యాసాము చేసిన నేమీ। నేత్రమందున గురు సూత్రాము దెలియాక । క్షేత్ర క్షేత్ర జ్ఞాని తెలియాని , వారికి ॥౪॥

సాధూలమని పల్కితేమి । సంసారాము విడచీన నేమీ । పూర్ణ భావమనే సంజ్ఞాము దెలియాక । పుట్టూచు చచ్చూచు పొరలేటి వారికి ॥బ్ర॥౫॥

పండితూలా మంచేసేమి। మేము-భక్తులామనిపల్కితేమీ పరశురాముని సీతా రాముల దెలియాక । పాప పుణ్యములు పడిపొయ్యె వారికి ॥బ॥౬॥

౧౮ సౌరాష్ట్రి రాగము-జంపె తాళము

వినర బ్రహ్మైక్య బోధంతా। నీవు వినకుంటె వెదుదూవు వింటే మేలంతా ॥ప ౧।

తీర్థ యాత్రలు తిరుగబోకూ। నీవు-త్రిగుణముల బట్టి-దీకొల్వనివకూ వేదాంత మార్గాల కొరకూ। నీవు। సాధుసజ్జనులతో సాహవాస మిడకూ ॥వినర।౨।

కర్మ కర్తృత్వాల మీరీ। నీవు నిర్మలంబైనట్టి నిర్గుణము జేరీ। మనసు సొమ్మశిల్లగ జెయ్యరోరీ। నీవు నెమ్మదిగజేకొమిత్ర యిమ్మైన దారీ ॥వి।౩॥

సారెసారెకు జెప్పనేలా। నీవు-సగుణ నిర్గుణములా జాడ గనవేలా। సంసార మంతయూ చేలా ।నీవు। సంశయంబులుమాని జరుగు దాగేలా ।వి।౪।

ఘడియ ఘడియకు నిమిషమైనా। నీవు ఘనమైనసద్గురుల గలయకేమైనా। పరము దొరకదు కొంచెమైనా। నీవు బయలులో బయలయ్యి బ్రతుకు యేమైనా ॥వి॥౫.

ఇంద్రియా విషయముల బూనీ । నీవు ఇహపరా సౌఖ్యములు కోరితే హానీ। వినుము జీవన్ముక్తి దానీ నీవు విడువకా యుండుచే-యిదీ మంచిది దానీ ॥వి।౬

ఈ షణ త్రియములను విడచి నీవు దేశికుల కృప చేత తెలివొంది నడచీ। హీన గుణములనెల్ల గెలచీ జగము యిరువు జేసుకయున్న। మాయనే గెలచీ వి।౨

సేవ జెయ్యగరారి మనమా। గురుసేవ జెయ్యకపోతె చెడిపోవుటనుమా। సేవకుడగమ్మి ఈ దినమా। శేషమ్మ చెప్పినమాట వింటేనె-ఘనమూ।వి।౩

పరుల మాటలు చెవుల వినకా। నీవు పగలు రాత్రులు గురుభజన యేమరకా। పరిపూర్ణమిదియు గాదనకా। పరశురామ బ్రిహ్మ మెగురుడు - స్థిరమాయె గనుకా। వినర బ్రిహ్మైక్య బోధంతా ౪।

౧౯ మోహన రాగం-అటతాళం

ఏమి జెప్పుదునమ్మా। సద్గురు మార్గ-మేమి జెప్పుదు నమ్మా।ప।

ఏమి జెప్పుదునమ్మ యేమాన రానిది। నిమ కర్మము లేని విర్మాల సురుమార్గ।మే॥

ఇందు అందు యనక యెందూన జూచిన। సందులేక వున్నదీ ఆది నాల్గు సాధానముల మీరిందీ। అంద పొందరాక। ఎందుయేమిలేక। సందేహమూ లేక సర్వంతానైనాది।ఏ।

ఆవలీవల యనక యేవాల జూచిన। ఆవరించి యున్నదీ ఆరూపమై ఆనందమయమైనదీ। కేవాలముగానూ ఈ భావాము దెలసితె। ఖేదమోదములానే బాధ లేకున్నాదీ।ఏ।౩।

కొన్ని దేశములాని కొన్ని కాలములాని । యన్నాబడక యున్నదీ వన్నెలుగాక సన్నుతింప రానిదీ । వున్నాది అన్నాదీ విన్నాదేమియు లేక మిన్నూ మన్నూలాలో మిళితమై యున్నాదీ ।యే। ४।

వసుధా లోనణగాక వార్ధిలో మునుగాక వహ్నిన గాలానిదీ । వాయువుచాత వణుకుబట్ట రానిదీ । విశదముగాను ఈ వివరాము దెలిసితె — పసిబాలాదులాకు — బయలైయు న్నాదీ ।వ ౫

వర వశిష్టులాకు — వాల్మీకాదులాకు — వర్ణింపరాకున్నదీ వాసవాది వరుల కందరానిదీ । పరశురాముని రామ—బ్రహ్మము కృప సేయ—వరగ శేషమ్మాకు— బయలయ్యె యున్నాదీ ॥వ।

౨౦ ఆది తాళం

నిర్వికారమై నిశ్శబ్దంబై । నిండి యున్నదది తెలియరయా । నీవు నేననే భావమంతటను నిలువలేదది చూడరాయా । బట్ట బయలుయా పరమ పదంబ ని భావము లోపల యుంచరయా। ఇట్టిదియని వర్ణింపరానిదని గుట్టు దెలిసి సుఖమొందరయా ని।౧

కన్నుల జూడగ వన్నెలు గాకను । వెన్నెల బయలై యున్నదయా । సన్నుతింపగను శక్యముగాకను । సర్వవ్యాపమంటై యున్నదయా ని।౨

పరులు బంకినా పలుకులు పలికితె । పాపములోబడిపోదు రయా । పర బ్రహ్మమునె భావమంతటను పరిపూర్ణంబై యున్నదయా ॥ని౹౩॥

జనులు జేసినా శాస్త్రము నమ్మితె । జనన మరణములు జెందునయా । జనకుడు శుకునకు చెప్పిన భావము చలనము లేకను యున్నదయా ॥ని౹౪।

పరశురామునీ రామబ్రహ్మం । భావందిబియని తెలియ రయా స్థిరముగ శేషమ్మ చెప్పిన వాక్యము । చిత్తమందునను ఉంచరయా ।ని౹౫

౨౧ ఆది తాళము

బయలే బ్రహ్మమురా । కేవల బయలే బ్రహ్మమురా । బయలే బ్రహ్మము పరమగురువురా। పదములు నమ్మిన పరమ భక్తులకు ।బ౧।

ఎన్న వశముగాదూ మరిదాని । కన్న ఘనములేదూ । మిన్ను మన్నులకు మీరియున్నదది । సన్నుతి జేయను జాల కుండినది । అన్ని దేశముల అలముక యున్నది బ।౨

చూడ వశముగాదూ । మాద్యుల చూపు నిలువలేదూ । ఏడ వెదకినను యేమి లేనిదది । ఆడఈడ యనకంతట వున్నది. చూడ చూడగా చోద్యంబైనది బ।౩

మూఢులైనవారూ। దానీ మూలముగనలేరూ । మూడు గుణములను ముంచివేసినది । మూలమాయను మునుపె తోలినది । ముక్తి మార్గముకు మూలమై యున్నది బ॥౪।

మండలముల నుండి । అది బ్రహ్మాండమంతనిండి తిండి తిననిదది పండుకోనిదది । పండిత జనముల కండై యున్నది కుండిలి మీదను గూఢమై యున్నది బ ౫.

క్రోధ గుణములేకా అది సమ్మోద మందబోకా వాద భేదములు వదలియున్నది నాదు బిందుకళ లంటకున్నదది సాధు జనులకు సంపూర్ణమైనది బ ౬

పరశురామ సీతా । రామ బ్రహ్మము కృపచేతా । పట్టుబడినదది పరుగులెత్తదది । పరగ శేషమ్మ । భావమందున్నది॥ బయలే బ్రహ్మ॥ ।౭॥

౨౨ రాగము మధ్యమవతి అట తాళం

శూన్యముగావలెరా । తన మనసు దానిలో । లీయ్యము గావలెరా ॥ప॥

శూన్యము గావలె మనసూ । ధాన్యము సేయగవలె , చయ్యి చయ్యన గురుని పదముల । సాష్టాంగ మొనరించు చున్నది॥ శూ॥౧॥

జీవుడానవలెరా । త్రిగుణాత్మకండైన । జీవుడే దేవుడురా జీవుడూ దేవూడు లేదని। స్థిరముగతనమదికి తెలిసియు త్రిగుణ రహితంబైన బ్రహ్మ।మందు నైక్యము జెందుచున్నది॥ శూ॥౨॥

పావనుడౌనవలెరా। తనమనసుననుప్ర।పారునీ గన్గొనరా। పాపపుర పాపడులేదని। ఆత్మయందున దెలుసుకోని। మది అగణితంబైన బ్రహ్మ।మందు నైక్యము చెందుచున్నది॥సూ॥౩॥

బయలౌనవలెరా। తన మనసునను బట్టబయలే కను గొనరా। బయలులో బయలువలె। బయలు సర్వం బయలె యనుచును। బయలుయందె నైక్యమగుచును। పరవశంబున జెందుచున్నది సూ॥ ౪॥

చేష్టలుడుగవలెరా। బ్రహ్మైక్య మందున శ్రేష్ఠుడు గావలెరా సేవ చెయ్యక గురు పదంబును చేరనేరరటంచు। శేషమ్మ చెప్పిన భావమంతయు। స్పష్టముగ దెలకుంచు చున్నది।సూ ౫॥

పరవశుడగ వలెరా। తన మనసులేని స్థిరము గావలెరా పరశురాముని సీతారాముల పాదపద్మములందు నిరతము। భక్తి చేతను పూజసేయుచు। పరమానందము జెందుచున్నది। శూన్యము గావలెరా ॥౬॥

౨౬ మోహన అట తాళం

మూలమూలేని శరీరా। మెమీలేదానె మనసా। మునుపే బ్రహ్మాదీ ఋద్రుల। మూలమేమీ లేదె మనసా ॥౧॥

శాస్త్ర పురాణములయందూ చెవి సోకానవే మనసా। వేకోని లోకూ లామాటలు కాకూల కూతాలే మనసా ॥౨॥

దూషణా జేసినా నిన్ను విశేషా మనుకోవె మనసా ।
ఈ షణాత్రయామూలాను విడిచీ యుండావె మనసా ॥౩॥

పొట్ట కొరకు నరులా చుట్టూ దిరుగాకే మనసా
పట్టా విడుపూలులేని జయులు చెందావె మనసా ॥౪॥

చదువులెన్ని చదివినా సారమేమిలేదె మనసా చావూ
పుట్టూకాలూలేని చదువు చదువావే మనసా ॥౫॥

కోటీ విద్యాలు నేర్చిన పూటీ కొరకే మనసా। సీటూగా
సంసారములో । సూటీ దెలియావే మనసా ।౬॥

అప్పుడప్పుడు గురు స్మరణా తప్పకా చెయ్యావే
మనసా । అప్ప గూరూ సాదా ధ్యాన్నము యెప్పుడూ యేమా
రకే మనసా ॥౭॥

ఛీఛీ పరులా చేతులో । చిక్కాబడాకే మనసా । శివ
రామ దీక్షితూల చిత్తమందుంచే మనసా ॥౮॥

పరశురాముని సీతారాముల ధ్యానమందుండి మనసా
పరగా శేషమ్మ చిత్తము పరమానందమునొందె మనసా ।మా ।౯॥

౨౪ ఆనంద భైరవి-ఆట తాళం

లేదు లేదు ఇది తెల్పక మోక్షము లేదని తెల్పెడి జను
లారా । కలదు కలదు కైలాసము కన్నుల ! కనుగొనుడీ
సూ జనులారా ॥౧॥

దృక్కుల లోపల దృశ్యమంతయు । తూలిపోవుటాయె।
ఎక్కడ జూచిన బ్రహ్మమయంబిక । యేమిలేకపాయె ॥ఇ॥౩॥

మూడవస్థలు జెందిన పురుషుడు । మునిగి పోవుటాయె।
మూలములేని శరీరమంతయు ముక్తిజెందుటాయె ॥ఇం॥౪॥

ధనము ధాన్యము మీది ప్రేమలు । తగులకనేపాయె ।
తల్లిదండ్రిమరి దైవముగురుడని। తలచుటఘనమాయె ॥ఇ॥౫॥

తనుమన ధనములు గురునికొమ్మని। ధారబోయుటాయె
తరముగాని సంసార సముద్రము । దాటిపోవుటాయె ॥ఇ॥౬॥
సేవజేసిగురుకీలకమెరిగితె। శ్రేష్ఠుండయిపాయె। శేషమ్మ
చెప్పిన వాక్యము వినకా । చెడిపోవుటలాయె ॥ఇం॥౭॥

పరమ పథంబును యెరిగిన పిమ్మట। భక్తుండయిపాయె
పరశురామ సీతారాముల కృప। పరిపూర్ణంబాయె ॥ఇం॥౮॥

౨౬ శంకరాభరణం-ఆట తాళము

కలగాదుఇకను। ఈ బ్రహ్మపదవి। కలగాదుఇకనూ ॥ప॥

కలగాదు ఇకను ఈ కలియుగ మందున । కల్లగాదు
వినుడి । ఘన బ్రహ్మ పదవిని ॥క॥౧॥

అది యెట్లంటేనూ । చెప్పెద మీకు ఆనందముగనూ ।
హరి హరాదులకైన అలవిగాని బ్రహ్మ । మందుజేరి దాని ।
పొంది సుఖించండీ ॥క॥ ౨॥

మూఢత్వంబుననూ । మూర్ఖులయ్యీ । ముందు తెలియ కనూ । మరికి దేహముచూచి మురయుచు నున్నారు । ముక్తి మార్గమనే । మూలము దెలియాక । కలగాదు ॥౩॥

అధికారుల మనుచూ । అడవిలోబడె । రానందమనుచూ । ఆశపాశ బద్ధులై । చెడిపోవూచూ । అంధకార బంధముననూ చిక్కున్నారు ॥క॥౪॥

సాక్షాత్కారముగా । సద్గురు కృపా । సాధించ లేకా । సారములేదు సంసారముయని యమృత । సారాము గ్రోలేటి । చవిగాన కున్నారు ॥క॥౫॥

శాస్త్ర వాసననూ । శేషమ్మ మాట । చెవి నాటకానూ । చేరి సద్గురుపూల । సేవచేయ్యకాను । క్షేమ మెరుగక జనులు చెడిపోవు చున్నారు ॥క॥౬॥

పరశు రాముని । సీతారామ । పరబ్రహ్మంబని । పరి పరి విధములా । ప్రస్తుతిసేయుచు । పరమ పదంబనె । బయ తెరుగ కున్నారు ॥క॥ ౭॥

౨౦. తత్త్వము

నమ్మరాదుగదవే । నీ మాటలు । నమ్మిక వినిపోవె । వన్నెలు చిన్నెలు యాలజేసెదవు । నేడు గురుని సామ్మితివినే జెల్ల ॥౧॥ బ్రహ్మ విష్ణాదులను । రుద్రుని పరగ దేవతలను ।

ప్రొద్దుబోకనిప్పు డిల్లాడ చెడితివి పొద్దులేదుగదవే చెల్లా ॥౨॥
పరాశర్యులాను పుత్రుడగు వ్యాస శిష్యులను గాలిబెట్టెడిప్పు మదియు
మదియకును మోక్షప్రాప్తిపగద చెల్లా ॥౩॥ ధర్మరాజులాను
అర్జున భీమానకుల సహదేవులను అడిగిన రాజ్యం విష్ణు
డుండెను ॥ అటువంటి దామ్రంటివి గదనే జల్లా ॥౪॥ పరమ
మునీంద్రులను । జ్ఞానుల పరమ భక్తులాను । ఇలమీది జను
లను విడుపక । నిప్పు వారి సామ్యతిపై చెల్లా ॥౫॥ మాయలో
మాయ వీడె । సీ మహిమలు మరుపురాదుగదవే। సాధులనైనను
సంకటబెట్టుటనె సాహసమున్నది చాలుచాలుపోవె ॥౬॥ పరుషులు
వారమడె నిప్పు ధనసన్న భయపెట్టకుపోవె పరశురాముల
సీతారాముల పాదరక్షలతో పడగొట్టెదను ॥౭॥

ఎరా తత్వము

మనసా నా మాటయు వినవే నిప్పు నా మనవియు
చేకొనవే । మనసా నా మాటవిను మనవియు చేకొను మరు
వాక గురుమంత్రి మనసా రాయవే నిప్పు ॥౧॥ మధమూను
విడచి యుండావె । గురు చరణాములందు మనసు నిల్పావే ।
మరణామయ్యే దేహ । మనసు విరుగునేమో । మనవాక గురు
స్మరణ మరి మారి రాయవే ॥౨॥ నాడ దేహములేలనే నాదాము
విని । మోడ దెుండగరాదే । పదలాక గురుసేవా । వస్త్వాగ
తేలును । పెనితాయుగా గురుని వినుంది తేయూదె నిప్పు ॥౩॥ తల్లి

దండ్రులా లెవ్వారె । నా మనసాయీ । దారా పుత్రాదు లెవరే । తనువు నిత్యామని ధనము కాంక్షించెవు తల్లీపోయేవేళ్ళ తన వెంట రాబోదు ॥౪॥ పరుసూ జారక యుండావే యీ పాప సంసారాము విడచి యుండావె । పరిపూర్ణ బోధ తెలసి పర మానందము జెంది పరశురాముల శీతారాముల దలువావె ॥౫॥

ఆజ్ఞా తత్త్వము

ఆనందమాయా । నా మనసెంతో । అతిమోదమాయా । ఆనందమాయెను । యీ అంశమునుబాయ సచ్చిదానందమును సంపూర్ణమాయెను ॥౧॥ త్రిగుణములుబాయా । దినదినము పాచి । దీసినట్లాయా । తిరైన మనసెందు తిరుగాక పాయెను । తియ్యాని మామిడిపండు తిన్నట్టాయెను ॥౨॥ అన్నాదిబాయా । ఆలాప్ర మనెడి నదిపీడిపాయా । అనుదినము గురుశేవా । అనుకూల మాయెను । అమృతపానము నాకు అనుభావ మాయెను ॥౩॥ కన్నాదిబాయా । కామా క్రోధములు । కడకేగిపాయా । కలలో వస్తువులన్ని కానరావాయెను కధళీ ఫలంబూను కభళించినట్టాయె ॥౪॥ అంతా తానాయా । ప్రాపంచము । యెంతో వింతాయా । అంతారంగమునందు సంతోశమాయను ఆనందవార్ధిలో మును గాడమాయెను ॥౫॥ పాపాయేపాయా । పరశురాముల శీతారాముల నమ్మికాయా । ప్రేమాతో శేషమ్మ చెప్పిన వాక్యాము । పంచ ధార తేనే మించినట్టాయెను ॥౬॥

౩౦ తత్వము

కూడాదు గురువాజ్ఞ ఇవనిదె గురువయ్య మగుడి శిష్యుల జేసుటా పడరాని పాటెల్లపడియు నరకంబూన పరితాపించగ జేసొట ॥౧॥ ఇపుడేమీలేనట్టు । ఉపకారమైనట్టు విపరీత మొందు సుమీ । కపట నాటకుడై తె కనిపెట్టి యున్నాడు। కల్లా నిజములు రెండునూ ॥౨॥ గురుడునరుడుగాడు। హరుడాని శృతి స్మృతులు మొరలు పెట్టుచునుంతగా । నరులు కొందరు తమకు తామే గురువుల మనుచు మురయుచు నుందేదరూ ॥౩॥ గురువాజ్ఞ అయ్యతె గురు చిహ్నములు అన్న । గురుతులుండుటెయు సాక్షి ధరకల్లా గురువూలు దారి తప్పియు నడిచి । చేరారు పరమం మూన ॥౪॥ బాధా గురువులే కాని । బోధా గురువులు కారు । వాదులాడెటి వారెల్లా తుదిముట్టకను పలులదరిజేర్తు మంమూరు । ముదమొంది నరులాతోను ॥౫॥ జ్ఞానా నుష్టానాము । ధ్యానా పసులకే చూడ। మానూగ నధికారము । పూని ఇష్టా సిద్ధీ పొందాక గురువాజ్ఞ చెందాక యెటు కల్గూనూ ॥౬॥ ఆశాకొరకె గాని దేశాము లన్నియు మోసాము కొనరిచ్చూనూ శేషమ్మ చెప్పిన ఆజ్ఞకు కోబడి క్షేమా మొసగనై తినె ॥౭॥

౩౧ మేలుకొలుపు

తెల్లవారెను మాహా తిమిరం । తెల్లవాయెను జ్ఞాన

ఉదయం । బల్ల ప్రబలందాయ । తన మనసెల్ల స్థిరమాయెన
ఆత్మ మేలుకోవే॥ ౧.

మూడు గుణములు । ముణిగిపాయను । ఏడు ధాతువు ।
వెనుక బట్టెను । ఏది యేమియు లేకపాయను । ఎరిగి మేల్కొ
నవే। ఆత్మ॥౨.

అష్ట తనవులు ఆడవిబట్టెను। అష్టమదముల హామిక మణ
గెను , కష్టసుఖముల కాంక్షదీరెను। ఘనత మేల్కొనవే ॥ఆ॥౩

అష్ట ప్రకృతుల ఆటలుడిగెను। అష్టపాశములపుడెవీడెను,
ఇష్టమేమి యు లేకపోయెను। ఇపుడె మేల్కొనవే ॥ఆత్మ॥ ౪.

వాసనాత్రయ మొదలుపాయను । ఈ షణత్రయ మిపుడె
వీడెను । విన్నదేమియు లేకపాయెను। వేగమేల్కొనవే ॥ఆ॥౫

సాగరంబుల చప్పుడుడిగెను। వాదభేదము వదలిపాయను
నాదమప్పుడే నశ్యమాయెను । నయమె మేల్కొనవే ॥ఆ॥౬

మండలములనె మమత మానెను । కుండలస్థలి కూలి
పాయను॥ పండువెన్నెలఖావమాయను। బరగమేల్కొనవే ॥ఆ॥౭

మనసు బుద్ధియు మరల జనియెను। మానిపాయను జనన
మరణము । మమత ఏమియు లేకపాయెను । మరియు మేల్కొ
నవే ॥ఆత్మ॥ ౮.

సమను శిష్యుండేకమాయెను । కులము గోత్రము లేకపో
యెను। కుటీయుతుములు సమమెఆయెను।గురుతెలుక బాయకా ॥౭॥

పరమ రాముని సీతారాముల । భజన నిత్యము చేయుటా
యెను । బాగుగా శేషమ్మ ధ్యానము। బయలులోగలిసెనా ॥౮॥౧౦

౧ మంగళ హారతులు

కప్పురంపు హారతివ్వరే గురురాజయోగికి। కప్పురంపు
హార తివ్వరే ॥ప॥

కప్పురంపు హారతివ్వరే। రెప్పల నడిమి నేర్పరిగలసి।
అప్పుడిప్పుడనక మీరు । గొప్ప కన్నుల కొల్లబీర ॥కప్పు॥౧

చెవులు కన్నులు ముక్కుమూసి। శరీరములో శాతకుంభపు
కాంతిజూచి । చైతన్య మనెడివాని సేవజేసి మాయబాసి । ఆశ
పాశములుగోసి చేసికొ త్రముచేరి మీరు ॥కప్పు॥ ౨

రెప్పవాల్చక రెండు చూపులా కనుబొమల నడుమ
తప్పకుండనిల్పి చూపులా। చెప్పతరముగాని వన్నెలు చప్పుడు
చేయకచూచి గొప్పగాను మ్రోయుచున్న ఓం కారము
గలసి మీరు ॥క॥ ౩.

పంతమునను ఊర్ధ్వ దృష్టిని యెక్కినిక్కి। పశ్చిమాభి
ముఖముగాదిని। కొంత సేపునిలిపి అచటి వింత వింతలన్ని చూచి।
సంతోష మాయనను చు స్వామిసద్గురు చేరిమీరు ॥క॥ ౪.

కన్నులు సగము మూసి చూపుగా భ్రూమధ్య మందు వెన్నెల పైటతేర్చి మనమును సన్నపు బిలము నందునుండి । సహస్రార చక్రమునను ఉన్న పరమాత్మనెపుడు ఉపముచే తనే గ్రహించి ॥క॥ ౫.

పరిపూర్ణ బోధ దెలిపియు । పరశురాముని సీతారాముల మీరు కొలచియు । వడవడి శేషమ్మ చెప్పిన భావమంత దెలుసుకోని పరి పరి విధములను బోక । పరమ నందము నెందు చున్నది ॥క॥ ౬.

మంగళ హారతి

మంగళమని పాడరమ్మా। మంగళ మనరే మీ మనసు చెలించాక । పొంగుచు భ్రూమధ్యంబున నుండి ॥మం॥ పంచ వింశతి తత్వమనే వస్త్రములోనా। పంచ వన్నెలుదీర్చి। అంచిత ముగ బోధాంతమందు చెంగించిన సుషుమ్నను పంచాన జేరుకా ॥మం॥ మూడు మండలములు॥ దాటుచు కుండలిపైని పండు వెన్నెల చూచుచు । అండ పిండ బ్రహ్మాండ బాండాములాల । నిండి వెలుంగుచు నుండిన సుషునాకు ॥మం॥ మంటి మింటి సందు మార్గము మెరిగియు । కంటి లోపల పున్నావంటి వెల కీతా నంటాక పరమై ఘంటా నాదాము। ఘణఘణా మ్రోయగ ॥మం॥ బయలే భావనజేయుచు బయలుగా బయలై పరమా నందమును జెందుచు । పరశురామ సుత సీతా రామయ్యాను ।

వరి పారి విధములాల ప్రస్తుతి జేయుచు ॥ మంగళమని పాడారమ్మా॥

ఆ హా ర తి

ముత్యాల హారతు లివ్వారమ్మా । ముని కన్యాలారా । ముత్యాల హారతు లివ్వరమ్మా ॥ప॥

ముత్యాల హారతు లివ్వారె । ముదితాలందరు గూడి । ముక్తికాంత సరిలేరు మూడు లోకాములల వారు ॥ము॥౧.

పరిపూర్ణామనే పళ్ళెముజేసీ । పంచా వన్నెలా పద్మ మందా లోపలా వ్రాసీ పగలు రాత్రూలనకా వెలిగే పారం జోతినే చూచి । పాదుగాయున్న మోహాంధాకారము తొలాగా ద్రోసీ ॥ము। ౨

మూడు మండలామూలా మీరి । నడినాడీలోపాలీ జూడ దెలాసీ దానిజేరి । వాడాలో బారేటి మూడూ యేరూలా దారీ । ఏడు అంతస్థూలపై మేడాలోజేరి మీరు ।ము॥

వాదా భేదాములాను మానీ । సంపూర్ణమైనా బోధా చాలాతో మీరు పీని । ఈ దారా దారి పొయ్యేదాని పాదుగానె నిలుపూకోని । వేదాంతా భావామే పూనీ యేమియు లేదాను కోసి ॥ము। ౩.

భావింతువెు భావింపలేమయని భయపడుచుందురు జనులారా । పర్యవేసి యనుమును సోకితే వగిదైన భావమిది జనులారా ॥౨॥

శాస్త్ర వాసనలు నిజమనినమ్మితె । శాంతములేదు జనులారా సుస్థిర మానస యుక్తిచేత పర వస్తువు తెలియుడీ జనులారా ॥౩॥

అంత వింత బ్రహ్మాండములందూ । నిండియున్నది జనులారా । పండిత సరసులెల్లరు తెలియుదు । దాని తాత్పర్యము జనులారా ॥౪॥

వేద భాషలను దాటి మీరు సం । తోష పడుదురూ జనులారా శేషమ్మ చెప్పిన వాక్యములన్ని చెవిని జొరవూ జనులారా ॥౫॥

పరమాత్మ సీతారామయ్య । పదములు పట్టుడి జనులారా । పాతకులను పావనముజేసునూ । పరిపూర్ణుడు సుజనులారా ॥౬॥

౨౫ శుద్ధ కాంబోజీ - ఆది తాళం

ఇంతకన్న మరియొక్కటిలేదని । చింతచేయనేలా సంత సమూ గురు వాక్యము వింటితె । అంతతానాయెు ॥ఇం॥౧॥

వేదశాస్త్ర ఇతిహాసములన్ని । వెనుక నిలయమాయె । వేదసారము తెలిసిన పిమ్మట । యేమిలేకపోయె । ॥ఇం॥౨॥

యెన్ని జెప్పినగాని వినరేమమ్మా । తన్నాదా దెలసితె తానె పరబ్రహ్మ మవునమ్మా । కన్నులా యందున్న యట్టి కారణామె పాయనమ్మా । అన్నదీ విన్నాది లేక ఉన్నదే ఉన్న దన రమ్మా ।ము॥ ౫.

పాడియాడీ గురునీ మీరు వేడి । పరశురామునీ సీతా రాములా మీరుగూడి ప్రేమతో శేషమ్మ జెప్పిన పాటలన్నియు బాడి । భవ బంధామూలా వీడి బయలందె వోలలాడి ముత్యాల హారతు లివ్వారమ్మా॥ ౬.

౪ హారతి

నిర్వికారాయ సకల । నిత్య ముక్తిదాయకాయ నిర్గుణాయ నిర్మలాయ । నిత్య మంగళం ।ని॥ ౧

సగుణ నిర్గుణ రహితాయ । సంకల్ప వర్జితాయ । సర్వ సాక్ష్య తీతునకు నిత్య మంగళం ॥౨॥

సత్తు చిత్తు సమసిపాయ శతృ సంహారణాయ। వత్తిలేని దీపము నీ కీర్తు మంగళం ।ని॥౩.

చేష్టలన్ని ఉడిగిపాయ చేసేదేమి లేకపాయ । శేషమ్మ మనసు మీలోన చేరే మంగళం॥ ౪.

పరిపూర్ణాయ సకల భవ్యదివ్య రూపాయ। పరశురామాయ సీతారామ మంగళం ॥౫.

నిర్వికారాయ సకల నిత్య ముక్తిదాయకాయ। నిర్గుణాయ నిర్మలాయ నిత్య మంగళం॥ ౬.

గద్య

శ్రీ మత్పరశురామ శ్రీ నరసింహదాసుగారి సోదరియగు
శ్రీ శేషమాంబ విరచిత బ్రహ్మైక్య బోధ
ద్విపదవాక్య ఉత్తర భాగము
పరమ తత్వము లు
మంగళ హారతులు
సంపూర్ణము.

ఓం

శ్రీ సద్గురవే నమః

శ్రీ పరశురాముని సూరయ్యగారు రచియించిన

పద్య రత్నావళి

నాదాంతము బ్రహ్మ । నక్షత్రమాల

కం॥ శ్రీయును సంపదయును మరి । శ్రేయువిధంబుల నొసంగి
వేడుక తోడన్ । ధీయుతునిజేసి నన్నును । మాయా
రహితునిగ బ్రోవు మహిలో రామా 1

కం॥ నన్నయ భట్టారకునిన్ సన్నుతి యొనరించి తిక్కశర్మ
తలచి శ్రీ। మన్నను గొనియాడియు పె । ద్దన్నను భజించి
చెప్పదలచితి రామా॥ 2

కం॥ శతకం బొక్కటి మీ కృప అతులితముగ వ్రాసియు కతన
నాంధ్రస్తోత్రుల సం। స్కృతముల మౌక్తిక రత్నాయుత
పతకంబనగ గూర్తు నవనిలో రామా॥ 3

కం॥ ఒకనాడు నే నిద్రింపగ । ప్రకటితముగ స్వప్నమందు
ప్రత్యక్షంబై ను । దసి నను భజియింపుము అకలంక
వరంబు నెత్తునంటివి రామా। 4

కం॥ శ్రీ రామ నామ శతకము । ధారుణిలో చెప్పుచుంటి దరి
జేర్చుట కా । ధారము నీవె మరియొక । దీరేదు జగంబు
లందు నెరుగను రామా॥ 5

కం॥ శ్రీరామ నామమిప్పుడు । తారకమని భజనచేసి తగ
రక్షించె । భారము నీ దని పలికిన । ఊరక యుంతంగ
నీకు యుచితమె రామా॥ 6

కం॥ మాటకు పద్యపు కోటులు । పాటముగా జెప్పుచుంటి
వసుధాస్థలిము । మ్మాటికి రమ్మని పిలచియు । ధాటిగ
వరమీయవయ్య దశరథ రామా । 7

కం॥ నేమరు నా మది లోపల । నేమముతో నిన్ను గొలుతు
నిర్మల మతిచే । కామితములిచ్చి మమ్ముల । ప్రేమతొ
రక్షించవయ్య శ్రీరఘురామా॥ 8

కం॥ ఈ రేడు జగంబులలో । వేరే దైవంబు లేదు వెదకి
చూచిన ఓ । పార రహిత కలుషార్ణవ । తారక రక్షించ
వయ్య దశరథరామా॥ 9

కం॥ మాయా ఆ విద్యలు రెండును । కాయంబున దగిలియుండు
ఘనముగ యెపుడున్ । మాయా ఆ విద్యల రెంటిని ।
కాయంబున తొలగద్రోయ గదవె రామా॥ 10

కం॥ బిందున నాదము బుట్టెను । కందువతో నాదమందు ఘన
కల జాతమెన్ । బిందును నాదము కళయును అందముగా
నీవె యవుదు వననిలో రామా॥ 11

కం॥ అండాండంబులు నీ వని । దండిగ మది తెలిపియుండి
ధరణీ స్థిరి బ్రహ్మాండంబులు నీవే యన । ఖండా ఖండ
ములు లేక గ్రాలెదు రామా। 12

కం॥ ఇడయును పింగళయును మరి । నడి యెడమల తిరుగు
చుండు నదురుగ నెప్పుడున్ । నడుమ సుషుమ్నయు నుం
డును తడబడకను । చూడవలయు తథ్యము రామా॥ 13

కం॥ కన్నుల నుండెడి వెలుగే । సన్నియు సూత్రైగు సనుతు
అని తెలిసినదే । తన్నె తానెరుగ గలిగెయని । మున్నే వచిం
చితివి నాదె మదమున రామా॥ 14

కం॥ బయలంతయు బట్టు సర్వము । బయలందె వృద్ధిఁ బొందు
బయలున నణగున్ । బయలే బ్రహ్మము తెలిసిన ।
బయలందె ముక్తి కలుగు ॥ బాగుగా రామా 15

కం॥ వేమారు చెప్పితి వప్పుడు । పామరులకు గట్టిగాను బయలె
బ్రహ్మం । వేమియు లేదని తెలిపిన । కామతులకు
ముక్తి కలుగదు రామా॥ 16

కం॥ మనసె సర్వ జగంబులు । మనసే మరి మాయ యనుచు
మౌనము తోడన్। మనసును లేనిది ఆత్మయని మనసందె
తెలియ వలయు । మహిలో రామా॥ 17

కం॥ బింద త్రయముల యందును । సందముగా బ్రహ్మ
మ్ముండునని విభుధులనన్ । ముందున వెదకిన లేదని యం
దుర తెలియంగలేక । యవనిలో రామా॥ 18

కం॥ ఇంటికి లోపల యుండును । కంటికి లోపల యుండు
ఘనముగ నెపుడున్ । మింటికి మంటికి వెంటికి అంటియు
మరి నంటకుండు నవనిలో రామా॥ 19

కం॥ అరిషడ్వర్గంబులను । ధర లోపల ద్రోచివైచి । తద్ధయు
భక్తిన్ । పరమా ద్వైతం బెరిగియు పరమెప్పుడు
గోరుచుంటి బాసగ రామా॥ 20

కం॥ దిక్కుల కెల్లను దిక్కై । దిక్కులలో వెదకి చూడ
తేజము తోడన్ । వక్కటియై కనిపించును పెక్కుటిల్లుచు
బ్రహ్మ మెపుడు పృథివిలో రామా॥ 21

కం॥ ఇక్కడ నున్నదటంచును । ఇక్కడ లేదనియటంచు
నేర్పడకుంబుడిన్ । యెక్కడ చూచిన బ్రహ్మం । బొక్క
టియై కనుపించు చుండును రామా॥ 22

కం॥ మైదింటి నెరిగియు మరి। పేరొక్కటి వ్రణవి పుట్టినంతట
నిపుడా । మైదింటిలోని ఇరువై యైదింటికి మీది దాత్మ
యంటుచు రామా॥ 23

కం॥ సారము లేనిది సం । సారము నేనది నమ్మలేక చక్కగ
నీవా । ధారమని నమ్మియుంటిని । ధారుణిలో వరము
నిమ్ము ధశరథ రామా॥ 24

కం॥ ఇన్నేల చెప్పవలయును। తన్నే తానెరుగు కొరకు తనకు
అన్యముగా నున్నది అంతా మిధ్యని । కన్నులతో చూడ
వలయు । ఘనముగ రామా॥ 25

కం॥ వేదాంత సారమంతయు పాడుగనే చెప్పితిపుడు పద్యంబు
లలో । సాధులు తెలిసిందురు ఇది । నాదాంతమే బ్రహ్మ
యనుచు నయముగ రామా॥ 26

కం॥ నక్షత్రమాల చెప్పితి । సాక్షాత్కారంబు గాను చక్కగ
ఇపుడున్ । రక్షించి బ్రోవవయ్యా । తక్షణమె మోక్షమిచ్చి
ధశరథ రామా॥ 27

కం॥ ధారుణిలో పరశురాముని । సూరయ కవి చెప్పినట్టి శుభ
శత కంబున్ । కోరికతొ చదువు వారికి । ధీరత వర
మీయ వయ్య । ధృఢముగ రామా॥ 28

॥ నాదాంతమె బ్రహ్మంబను నక్షత్రమాల సంపూర్ణం ॥

శ్రీరామా షోడశ మహా పూజా విధాన పద్యములు

కం॥ మానసమందున నిన్ను నే నిలిపి పూజసేతు నేర్పుతోడన్
నీ నామ శతము చెప్పుచు ధీనుడనని వేడుకొంటి స్థిరముగ
రామా॥ 1

కం॥ ఆవాహన జేసితి నిను । త్వరముగ వచ్చి నన్ను దేవా
ఇప్పుడున్ । పావనునిజేసి పిదపన్ । సేవకునిగ కరుణ
జూడు శ్రీరఘురామా॥ 2

కం॥ ఈ సమయమందె సీతున్ । దాసుర నవరత్న ఖచిత
ఖర్మపు వరసిం । హాసన మిచ్చితి గైకొని ఆసీనుడ
గమ్ము కోర్కెలలరగ రామా। 3

కం॥ ఆద్యంత రహిత అగమ । వేద్యా భయ భక్తి యుక్తి
వినతుడ నగుచున్ । పాద్యం బిచ్చెద గైకొను । సద్య
స్నాలంబునందే వక్కగ రామా॥ 4

కం॥ ఇప్పుడు అర్ఘ్యం బిచ్చెద చప్పున గైకొనియు పిదప
దయతో నీవున్ । చొప్పుగ జేసిన శపథము తప్పక మా
కీయవయ్య దశరథరామా॥ 5

కం॥ స్నానము శేయుట కొరకై । నే నియముతోడ దెస్తి
నిర్మల జలమున్ । స్నానము శేయుము నీవున్ । మానస
మందునను నిన్ను మరువను రామా॥ 6

కం॥ దోవతులిచ్చితి నీకున్ । శుభ్రముగ దాల్చి నీవు దివ్యము
గానున్ । నా వలన నేరమెంచక । కావుము ఈ దేశ
మమ్ము కరుణతో రామా॥ 7

కం॥ యజ్ఞోపవీత మిచ్చితి । సుజ్ఞానముచేత నేను సొంపుగ
నిపుడున్ యజ్ఞాధిప గైకొనవే । అజ్ఞానత మోర్కరూప
హరి శ్రీరామా॥ 8

కం॥ ఉంగరములు పోగులతును । రంగుగ రత్నాలు చెక్కి
రమ్మని నీకున్ బంగారు సొమ్ములెల్లను । సింగారించి
తిని నేను సీతారామా॥ 9

కం॥ శ్రీ గంధం బిచ్చితినే । వేగిరమే తీసుకొనియు విమల
ముగానున్ । నాగరికంబున శుభమున । బాగుగ ధరి
యించు పతిత పావన రామా॥ 10

కం॥ చంగల్వలు చామంతులు । సంగతిగా కోసితెచ్చి చక్కగ
నిపుడున్ । బంగారు గిన్నె నిడుకొని । పొంగుచు నే
పూజసేతు పొందుగ రామా॥ 11

కం॥ ధూపం బాఘ్రాణింపుము । దీపము ధరిసింపునిత్తు దివ్యము
గానున్ । తాపత్రయముల బాపియు । చేపట్టుము నన్ను
నిపు సీతారామా॥ 12

కం॥ సన్నని బియ్యపు అన్నము । పన్నుగ ఘృత సూప శాక
భక్ష్యమ్ములతో । విన్నపముజేసి ఇచ్చితి । తిన్నగ భక్షించ
వయ్య స్థిరముగ రామా॥ 13

కం॥ ఇచ్చితి తాంబూలంబు । పచ్చ యాకులును మిగుల పం
డని పోకల్ । మెచ్చిన యాలకి కాయలు । తెచ్చితి గైకొ
నుము నీవు స్థిరముగా రామా॥ 14

కం॥ కర్పూర హారతి ఇచ్చితి । మెప్పుగ వర్ణించి నీవు మేదిని
మీదన్ । గొప్పగ సిరి సంపదలను । తప్పక మాకీయ
వయ్య దశరథరామా॥ 15

కం॥ హరి హరులిద్దరు నీవే । గురుడవునీ వేయటంచు గొప్పగ
నిడుదున్ । మురియుచును మంత్రపుష్పము । శిరమున
ధరియించవయ్య శీతారామా॥ 16

కం॥ నిత్యము ఛత్రము చామర మత్యున్నతమైనయట్టి ఆందోళి
కమున్ । నృత్యము గీతము వాద్యము । సత్యముగా చేసి
నాడ చక్కగ రామా॥ 17

కం॥ సాష్టాంగ నమస్కారం । బిష్టముగా చేసినాడ ఇప్పుడు
మాకున్ కష్టములన్నియు మాన్పుయు । స్పష్టముగా
మోక్షమిమ్ము స్వామీ రామా॥ 18

కం॥ షోడశ పూజలు చెప్పితి । నాడును నేదనక ప్రతి దినం
బును వినినన్ వేడుకతో వ్రాసిచదివిన వారికి మోక్షంబు
వచ్చు వసుధలో రామా॥ 19

షోడశ మహా పూజా విధానము సమాప్తం.

అచల బోధ

గీ॥ అప్ప గురునకు మ్రొక్కి నే । జెప్పనెట్టి । గీత పద్యము
లెరువదైదు । కీర్తి వెలయ । చదువ దొరకును ముక్తి
ని । శ్చయముగాను । పరశు రాముని సూరయ । భావ
మిదియె॥ 1

గీ॥ తనువు మనసు ధనమును । ధారబోసి । గురువునకు వీవ
నెవ్వతు। కార్తితోను। భక్తి చూపిన ముక్తిని । బడయ
వచ్చు । పరశురాముని సూరయ । భావమిదియె 2

గీ॥ వాసన త్రయమంతయు వదలిపెట్టి । నిర్వికల్ప సమా
ధిని । నిలచియున్న । వారి కెప్పుడు కల్గును । పరమ
పదము పరశురాముని సూరయ। భావమిదియె॥ 3

గీ॥ బట్టబయలేమి లేదన్నను । భ్రాంతిబోవు । పోయినప్పుడె
మోక్షంబు । పొందవచ్చు ఇంత కంటెను గురువాక్య ।
మెందులేదు। పరశురాముని సూరయ। భావమిదియె॥ 4

గీ॥ శుష్క వేదాంతములు కొన్ని । సూటిగాను । చెప్పచుం
దురు అర్థములే గొప్పగాను । చెప్పినంతనె మోక్షము ।
చేరువౌనె । పరశురాముని సూరయ భావమిదియె 5

గీ॥ బయలె పరమాత్మ యంచును । పలుకుమాట మనసు నం
దున ధృఢమైన మానవులకు । పాప కర్మంబులన్నియు ।
బాసిపోవు। పరశురాముని సూరయ। భావమిదియె॥ 6

గీ॥ ముందు గురునకు మ్రొక్కనే । మోదమలర । చూచి
చెప్పితి జగమెల్ల । సత్యమనుచు । బ్రహ్మమెప్పుడు
బయలంచు । బాగుగాను । పరశురాముని సూరయ । భావ
మిదియె॥ 7

గీ॥ చిన్నగాజేతు నే నొక విన్నపంబు । భ్రాంతి బోగొట్టి
బయలందె॥ భావముంచి ముక్తి చెందంగ వలయును
మోహమణచి। పరశురాముని సూరయ। భావమిదియె॥ 8

గీ॥ బ్రహ్మమనగను బయలంచు పరగతెలసి । కన్నులను
జూచి నీవను । ఘనత మీర నున్న మోక్షంబు సిద్ధించు
నుర్వియందు। పరశురాముని సూరయ భావమిదియె॥ 9

గీ॥ గంటు మాటలవల్లను । కలదె ముక్తి॥ ఇంటనుండక దేశికు
వెంటదగిలి । తిరిగి మోక్షంబుజెందు మీ । తెలివిగలిగి
పరశురాముని సూరయ । భావమిదియె 10

గీ॥ కన్నవారికి మ్రొక్కిన కలదె ముక్తి। యున్నదనుకొందు
రజ్ఞాను లుర్విలోన దేశికులు పల్కుచుందురు తేటపడగ
పరశురాముని సూరయ భావమిదియె। 11

గీ॥ భ్రాంతులుడిగిన బ్రహ్మంబు । బట్టబయలు । దీని నెఱిగిన
వారికి । దేహిలేడు । దేహమెప్పుడు లేదని తెలియవలయు
పరశురాముని సూరయ । భాసమిదియె॥ 12

గీ॥ మ్రుచ్చలౌక కొన్ని బట్టుచు మరియుచుండ్రు । చూచినప్పుడు
గనిపించు । సాధ్యములును కన్నయంతనె మోక్షంబు కల్ల
దయ్యె పరశురాముని సూరయ । భాసమిదియె॥ 13

గీ॥ కర్మములజేసి కొందరు గట్టిగాను । ముక్తిగాంతుమటం
చును । మరియుచుండ్రు ముక్తియనగనె గంపెడు ముల్లె
గాదు । పరశురాముని సూరయ భాసమిదియె॥ 14

గీ॥ గురుని ఉపదేశమునగాని । కుదురదయ్యె । దాని చెప్పుచు
చెప్పుడు । బాగుగాను । బ్రహ్మబోధ రహస్యంబు బయల
టంచు పరశురాముని సూరయ । భాసమిదియె। 15

గీ॥ గురునివాక్యంబు మనసున । కుదురుపరచి । బయలుబ్రహ్మ
మటంచును పలుకవలయు । పలికినప్పుడె ముక్తియు ।
బయటపడును పరశురాముని సూరయ భాసమిదియె 16

గీ॥ కామమార్గములన్నియు । కట్టిపెట్టి । పరమపదమైన మార్గము
పట్టవలయు । పట్టినంతనె మోక్షంబు । బయలుపడును ।
పరశురాముని సూరయ । భాసమిదియె॥ 17

గీ॥ బట్టబైటను మోక్షంబు। గట్టిగాను। ఉన్నదనినను తెలియరే
ఉర్విలోన నిజము నిష్ఠూరమై కల్ల నిజముగోచు। పరశు
రాముని సూరయ। భావమిదియె॥ 18

గీ॥ జటనుబెంచిన యోగులు జగతియందు, మంత్రతంత్రము
లాదిగ॥ మహిమలెల్ల మోక్షమార్గములన్నంత ముక్తిలేదు
పరశురాముని సూరయ। భావమిదియె॥ 19

గీ॥ కంటిలోనున్న మెరుకను గనవలదోచి। మింటి మంటి పతీ
తమై। వెలుగుదాని పొందు తెలిసిన మోక్షము। పొందు
చుండు। పరశురాముని సూరయ। భావమిదియె॥ 20

గీ॥ ఉన్నదున్నట్లు గన్నవా డుత్తముండు। మాయచేసెడు
వాడగు। మధ్యముండు। యేమిదెరుగక తిరుగువా డధము
డగును। పరశురాముని సూరయ। భావమిదియె॥ 21

గీ॥ వినుడి చెప్పెద మీకు। విశదముగను విశ్వమంతయు
కల్లని। విడిపెట్టి। బ్రహ్మమెరిగినవాడె పో। బ్రాహ్మ
ణుండు పరశురాముని సూరయ। భావమిదియె॥ 22

గీ॥ బట్టబయలేమి లేదని। పలుకదాని। కాన్య భావంబు ...।
బోధ్యముగను। పలికినంతన యేమిరో। పండుతేమి।
పరశురాముని సూరయ భావమిదియె॥ 23

గీ॥ బట్టబయలేమిలేదని। గట్టిగాను। అప్పగుడనె మున్ననే ।
చెప్పితిపుడు । దీని నెరిగిన జన్మముల్ । తిరిగిలేవు ।
పరశురాముని సూరయ। భావమిదియె॥ 24

గీ॥ శిష్య బోధకు పద్యముల్। చెప్పితిపుడు। వ్రాసి చదువుచు
వినుచున్న। వారికెల్ల। బంధమోక్షములన్నియు। బాసిపోవు।
పరశురాముని సూరయ । భావమిదియె ॥ 25

శ్రీమత్ పరశురామ వంశోద్భవ శ్రీ నారసింహ్మదాసు
శ్రీ సీతారామయ్య గార్ల
సోదరుడగు శ్రీ సూరయ్య
విరచిత పద్య రత్నావళి

సమాప్తము.

శ్లో॥ యస్యాంతర్నాది మధ్యం। నహి కర చరణం నామగోత్రం। న సూత్రం। నో జాతిర్నైవ వర్ణో న భవతి పురుషో। నా నపుంసో। న చ స్త్రీ నాకారం నో వికారం। నహి జననమరణం। నాస్తి పుణ్యం। న పాపం। నో తత్త్వం తత్త్వమేకం। సహజ సమ రసం। సద్గురుం తన్నమామి॥

అచల గురు జండాతత్త్వము

అచల గురు జండాకు వందనమనుడీ, అచల గురు మందిరమున నుందమురాండీ। వచన రహిత బ్రహ్మమనీ। వచనమే ఓంకారమని। వచియించిన యెరుక తనలో। వచ్చి పోవు తెరుకలేని ॥౧॥ దేహ మనెటి కర్ర బట్టి। సోహం సూత్రమునను గట్టి ఆహోముతో బట్టె గురవేయ। అహములేక నలరు జండా ॥౨॥ యెగువ దిగువ లనెటి మనకు। పైన నుండి పలుకకుండ। దిగువనున్న వారి కచల దీక్ష నొసగుచున్న జండా ॥౩॥ వకటికి మొదలొకటిలేని దొకటే సకలంబు సకల। యొకటి మూల మొక పెరిగిన। వకటి రెండొకటనకయున్న ॥౪॥ అచల గురుని ఆశ్రయించి అచల బోధనాలకించి। విశయ రహితమైన వారి। కిహ పర సుఖ భ్రమలబాపె ॥౫॥ అచల గురు పరంపరా। ఆచార్యులైన సిద్ధారాముడ। చంద్రభక్త వరులకతని హస్తమునను అందించిన ॥౬॥ అందుకున్న భక్త జనులందరితో సాయిదాసు। అంది పొంది అచలా ఆనందమునను పొయిజెంద ॥౭॥